# ప్రజాశక్తి

సోమవారం 29 ఏప్రిల్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

# మాటల్లో బడాయి... ఇంటికి రాని కుళాయి

### నాడు వాటర్ గ్రిడ్, నేడు జలజీవన్ మిషన్

### రెండు ప్రభుత్వాల హయాంలోనూ ముందుకు సాగని పనులు

### సగం గృహాలకు కూడా అందుబాటులోకి రాని నీటి కుళాయిలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

"ప్రజలకు తాగునీటి కష్టాలుండవు... ఇంటింటికి కుళాయిలిస్తాం..." అని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి నేతలు ఎన్నికల్లో ఊదరగొడుతున్నారు. టిడిపి హయాంలో వాటర్ గ్రిడ్ పేరుతో ఇందుకు అంచనాలు రూపొందిస్తే... వైసిపి హయాంలో దీనికి కొద్దిపాటి మార్పులు చేసి జలజీవన్ మిషన్‌గా మార్పుచేశారు. అయితే రెండు ప్రభుత్వాల హయాంలోనూ ఈ పథకం ఆచరణకు నోచుకోలేదు. ఆయా ప్రభుత్వాలు చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. దీంతో కృష్ణాజిల్లాలో సగం గృహాలకు కూడా నీటి కుళాయిలు అందుబాటులోకి రాలేదు. దీనికితోడు పైప్‌లైన్లు ఏర్పాటు చేయకపోవడంతో వేసవిలో ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు.

2017-18లో కృష్ణాజిల్లాలో వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేయడానికి అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రణాళికలు రూపొందించారు. ఫ్లోరైడ్, ఇతర కెమికల్స్ ఎక్కువగా ఉండటంతో ప్రజలు కిడ్నీ వ్యాధులకు గురవుతున్న ప్రాంతాలకు, ఆక్వా వృద్ధి చెంది జలకాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాలకు తొలుత ప్రకాశం బ్యారేజీ ఎగువన నిల్వ ఉండే కృష్ణానీటిని అందిస్తామని చెప్పి టిడిపి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. సమీక్షలు నిర్వహించింది. కానీ రెండేళ్లపాటు టెండర్లు పిలవకుండా కాలయాపన చేసింది. ఆ తర్వాత 2019లో వైసిపి అధికారంలోకి వచ్చింది. వాటర్ గ్రిడ్ పథకాన్ని జలజీవన్ మిషన్‌గా మార్పు చేసింది. ప్రజల తాగునీటి అవసరాలతోపాటు పారిశ్రామిక అవసరాలను కూడా తీరుస్తామని చెబుతూ అందుకు అనుగుణంగా భారీ అంచనాలతో ప్రణాళికలు రూపొందించింది. నదీ జలాలను ఎన్‌టిఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం కొండపైన ఏర్పాటు చేసే ట్యాంకులకు మోటర్ల ద్వారా పంపి, అక్కడ నుంచి జిల్లాలోని అన్ని ప్రాంతాలకు నీటిని సరఫరా చేసే విధంగా ప్రణాళికలు తయారు చేసింది. కృష్ణా జిల్లాలో 92 వేల గృహాలకు, ఎన్‌టిఆర్ జిల్లాలో 1.04 లక్షల గృహాలకు నూతనంగా కనెక్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించింది. ఇంటింటికీ కుళాయి గురించి రెండు ప్రభుత్వాల హయాంలో భారీ ప్రచారం నిర్వహించినా ప్రజలందరికీ ఇప్పటి వరకు కుళాయిలు అందుబాటులోకి రాలేదు. జగనన్న కాలనీలు ఏర్పాటైన తర్వాత ఈ ప్రణాళికను ప్రభుత్వం మార్చేవేసింది. తొలుత జగనన్న కాలనీలకు మంచినీరు (మిగతా 2లో)

# రూ.14.11 కోట్ల ఆభరణాలు స్వాధీనం

- బివిసి లాజిస్టిక్స్‌లో తరలిస్తుండగా గుర్తింపు
- విచారిస్తున్న పోలీసులు

బంగారు ఆభరణాలు తరలిస్తున్న వాహనం

ప్రజాశక్తి - కంచికచర్ల : ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల సమీపంలో ఎటువంటి పత్రాలు లేకుండా లాజిస్టిక్స్ సంస్థ తరలిస్తున్న రూ.14.11 కోట్ల విలువైన 66 కిలోల బంగారం, వండి ఆభరణాలను ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పట్టుకున్నారు. విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై కంచికచర్ల మండలం పేరకలపాడు అడ్డరోడ్డు వద్ద ఎలక్షన్ ఫ్లయింగ్ స్కాడ్ టీం అధికారి బాల శంకర్రావు ఆధ్వర్యంలో ఆదివారం వాహనాలు తనిఖీ చేపట్టారు. హైదరాబాదు నుంచి విజయవాడ వైపు వెళుతున్న బివిసి లాజిస్టిక్స్ వాహనాన్ని తనిఖీ చేయగా, బంగారు, వెండి ఆభరణాలు ఉన్నట్లు గుర్తించారు. చెన్నై, ముంబై, పూణే తదితర ప్రాంతాల నుంచి హైదరాబాదులోని బివిసి లాజిస్టిక్‌కు ఈ ఆభరణాలు చేరాయి. అక్కడ నుండి ప్రత్యేక వాహనంలో విజయవాడలోని జ్యువలరీ దుకాణాలకు తీసుకెళుతుండగా, పట్టుకున్నారు. నందిగామ రూరల్ సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ సుబ్రహ్మణ్యం, ఎస్‌బి సిఐ సురేష్ రెడ్డి, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలికి చేరుకున్నారు. సుమారు రూ.14.11 కోట్ల విలువైన 66 కిలోల 740 గ్రాముల బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ ఎయిర్‌పోర్టులో కార్గో సేవలు లేకపోవడంతో హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో వెండి, బంగారు ఆభరణాలను బివిసి లాజిస్టిక్స్ ద్వారా విజయవాడ తరలిస్తున్నట్లు తెలిసింది. ఎన్‌టిఆర్ జిల్లా జిఎస్‌టి నోడల్ అధికారి, జిఎస్‌టి డిప్యూటీ (మిగతా 2లో)

# బ్యాంకుల్లో పెన్షన్లు జమ

- ప్రత్యేకతలు గల వారికి ఇంటి వద్దే పంపిణీ
- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : భారత ఎన్నికల సంఘం ఆదేశాలను పాటిస్తూ ప్రభుత్వ ఉన్నతాధికారుల మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకొని మే 1వ తేదీ నుండి వికలాంగులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు, మంచానికే పరిమితమైన వారు, నడవలేని స్థితిలో ఉన్న వారికి, యుద్ధవీరుల వద్ద వితంతువులకు ఇంటి వద్ద నగదు రూపంలో, మిగిలిన వారికి బ్యాంకు ఖాతాల్లో పెన్షన్ పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. పింఛన్ల కోసం ఎవరూ ఏ గ్రామ, వార్డు (మిగతా 2లో)

# టింబర్ డిపోలో అగ్నిప్రమాదం

- రాత్రి వరకు అదుపులోకి రాని మంటలు
- తీవ్రంగా శ్రమిస్తున్న అగ్నిమాపక సిబ్బంది
- రూ.50 లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి - కంచికచర్ల : ఓ టింబరు డిపోలో అగ్నిప్రమాదం సంభవించి రూ.50 లక్షల వరకు నష్టం వాటిల్లింది. ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్లలో ఆదివారం మధ్యాహ్నం ఈ సంఘటన జరిగింది. విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో విజయవాడ రహదారిపై ఉన్న కంచికచర్లకు చెందిన సజ్జనపు బసవాచారికి చెందిన టింబర్ డిపో అగ్నికి ఆహుతైంది. మధ్యాహ్నం సమయంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా నిప్పు రవ్వలు ఎగసిపడి అక్కడి గడ్డి, చెత్తపై పడ్డాయి. దీంతో క్రమంగా మంటలు వ్యాపించారు. ఈ విషయాన్ని గమనించిన విద్యుత్ సబ్‌స్టేషన్ (మిగతా 2లో)

# సెంట్రల్‌లో డిస్నీల్యాండ్ 'వార్'

- పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని సిపిఎం సుదీర్ఘ పోరాటం
- కబేళా పేరుతో కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నంలో వైసిపి
- ఉద్యమకారులను జైల్లో పెట్టిన టిడిపి

కథనం మధ్య పేజీలో

## త్రిముఖ పోటీతో మైలవరంలో హోరాహోరీ

- పట్టు నిలుపుకునే ప్రయత్నంలో వసంత
- గెలుపుపై ఆశతో తిరుపతిరావు
- సత్తా చాటే ప్రయత్నంలో కాంగ్రెస్

కథనం మధ్య పేజీలో

# సూక్ష్మ పరిశీలనతో సమర్ధవంతంగా పోలింగ్

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సూక్ష్మ పరిశీలకుల సేవలు కీలకం
- ఎన్నికల సాధారణ పరిశీలకులు మంజూ రాజ్పాల్, నరేందర్ సింగ్

**ప్రజాశక్తి-విజయవాడ**

ఈసీఐ మార్గదర్శకాలను పాటిస్తూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సూక్ష్మ పరిశీలనతో పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు మైక్రో అబ్జర్వర్లు కృషిచేయాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మంజూ రాజ్‌పాల్, నరేందర్ సింగ్ బాలి సూచించారు. ఆదివారం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆధ్వర్యంలో మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సాధారణ పరిశీలకులు మంజూ రాజ్‌పాల్, నరేందర్ సింగ్ బాలి హాజరై.. మైక్రో అబ్జర్వర్లకు పలు సూచనలు చేశారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా విధులపై స్పష్టమైన అవగాహన పెంపొందించుకొని.. పోలింగ్ ప్రక్రియ సాఫీగా జరిగేందుకు మైక్రో అబ్జర్వర్లు కృషిచేయాలని పేర్కొన్నారు. ఇందుకు శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని.. ప్రతి అంశంపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగడంలో మైక్రో అబ్జర్వర్లు తమదైన పాత్ర పోషించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ సమయంలో గుర్తించిన సమస్యాత్మక, ఉల్లంఘనల అంశాలను జనరల్ అబ్జర్వర్లకు సరైన కమ్యూనికేషన్ మార్గం ద్వారా రిపోర్టు చేయాల్సి ఉంటుందన్నారు. 18 అంశాలతో కూడిన మైక్రో అబ్జర్వర్ల రిపోర్టుపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. ప్రతి అంశాన్నీ క్షుణ్నంగా పరిశీలించి, నివేదిక అందించాల్సి ఉంటుందన్నారు. మాక్‌పోలింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని.. అదే విధంగా పోలింగ్ పార్టీ, పోలింగ్ ఏజెంట్లు, భద్రతా సిబ్బంది తదితరాలకు సంబంధించి ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా నిశిత పరిశీలన అవసరమని సాధారణ పరిశీలకులు మంజూ రాజ్‌పాల్, నరేందర్ సింగ్ బాలిలు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ 720 పోలింగ్ కేంద్రాల లోకేషన్ల పరిధిలో 1,874 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని.. వీటిలో 878 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు అని వెల్లడించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. మొత్తం 632 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు తెలిపారు. వీరు మార్గదర్శకాలను కచ్చితత్వంతో సరైన విధంగా ప్రణాళికను అమలు చేయడం ద్వారా విజయవంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా చూడొచ్చన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ మెటీరియల్, పోలింగ్ పార్టీ, పోలింగ్ ఏజెంట్లు, సీక్రసీ ఆఫ్ ఓటింగ్, పోలింగ్ స్టేషన్ లేఅవుట్, పోలింగ్ స్టేషన్ల వద్ద ఏర్పాట్లు, 17 (ఏ) రిజిస్టర్, ఓటింగ్ మెషీన్ సీలింగ్ తదితర విషయాల్లో మైక్రో అబ్జర్వర్లు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. హెూం ఓటింగ్ బందాల్లోనూ మైక్రో అబ్జర్వర్లు ఉంటారని. ఆ సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా వివరించారు. ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనే ప్రతిజ్ఞను మైక్రో అబ్జర్వర్లతో చేయించారు. ఈవీఎంలోని బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్‌పైనా శిక్షణ కార్యక్రమంలో మైక్రో అబ్జర్వర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, ఎల్డీఎం కె.ప్రియాంక, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి ఎన్‌వీ శివప్రసాద్ పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది రెండో దశ ర్యాండమైజేషన్ పూర్తి

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న డిల్లీరావు

**ప్రజాశక్తి-విజయవాడ :** సాధారణ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. విజయవాడ పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజవర్గాలకు ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను ఆదివారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. తిరువూరు, విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, విజయవాడ తూర్పు నియోజక వర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు మంజూ రాజ్ పాల్, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు నరేంద్ర సింగ్ బాలి సమక్షంలో సంబంధిత అధికారులతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. 1,874 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 2,249 మంది ప్రిసైడింగ్ అధికారులు, 2,249 మంది సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 7,413 మంది ఓపీవోలను పారదర్శకంగా ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తూ ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తిచేశామని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్, సెంట్రల్ ఆర్వో స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్వో వి.శ్రీనివాసరావు, విజయవాడ పశ్చిమ ఆర్‌వో ఇ.కిరణ్మయి, నందిగామ ఆర్‌వో ఎ.రవీంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు సూచనలిస్తున్న సిపి

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల తనిఖీ

**ప్రజాశక్తి-విజయవాడ**

నగర పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి. రామకష్ణ రూరల్ డివిజన్ పరిధిలోని జగ్గయ్యపేట, నందిగామ పోలీస్ స్టేషన్లలో ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పోలీస్ స్టేషన్ల పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను, ఇవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. సరిహద్దులోని గరికపాడు, గుంటుపల్లి చెక్‌పోస్ట్‌లను పరిశీలించారు. జగ్గయ్యపేట, నందిగామ పోలీస్‌స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. సిబ్బంది నిరంతరం వాహన తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ డిసిపి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మొదటిపేజీ తరువాయి

### మాటల్లో బడాయి... ఇంటికి రాని కుళాయి

సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించి అంచనాలను సవరించింది.

**కృష్ణా జిల్లాలో పనులకు అనుమతి**

కృష్ణాజిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని గ్రామాలు, జగనన్న కాలనీల్లో రూ.702.70 కోట్లతో 1,635 పనులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2022 ఫిబ్రవరి 16న జిఒఆర్‌టి నెంబరు 56, అలాగే 2022 నవంబరు 21న జిఒఆర్‌టి నెంబరు 918 ద్వారా రెండు విడతలుగా ఈ పనులకు పరిపాలనాపరమైన అనుమతులను ఇచ్చింది. మొదటి విడతగా 618 పనులకుగాను రూ.159.07 కోట్ల అంచనాలతో 381 పనులకు అనుమతులు ఇచ్చింది. కానీ వీటిలో రూ.10 కోట్ల విలువైన 140 పనులను మాత్రమే పూర్తిచేసింది. రెండో దశలో 1,017 పనులకు టెండర్లు పిలవాల్సి ఉంది. ప్రాజెక్టులో భాగంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 637 జగనన్న కాలనీల్లో ఇంటింటికీ కుళాయి ఏర్పాటుచేసే పనిలో భాగంగా రూ.265.42 కోట్ల అంచనాలతో ప్రణాళికను రూపొందించింది. ఈ పనుల్లో కొన్నింటిని మాత్రమే పూర్తిచేయగా, అధిక శాతం పనులకు టెండర్లు పిలవాల్సి ఉంది. అవనిగడ్డ నియోజకవర్గంలో 296 పనులకు రూ.83.01 కోట్లు, గన్నవరంలో 163 పనులకు రూ.58.67 కోట్లు, గుడివాడలో 231 పనులకు రూ.83.05 కోట్లు, మచిలీపట్నంలో 212 పనులకు రూ.225.55 కోట్లు, పామర్రు నియోజకవర్గంలో 322 పనులకు రూ.103.76 కోట్లు, పెడనలో 279 పనులకు రూ.84.74 కోట్లు, పెనుమలూరులో 132 పనులకు 64.25 కోట్లు వ్యయం చేయడానికి అంచనాలు రూపొందించింది. అయితే సకాలంలో టెండర్లు ఆహ్వానించకపోవడం, కాంట్రాక్టర్లకు అప్పగించిన పనులు నత్తనడకన సాగుతుండటంతో ఇంటింటికీ కుళాయి అందరికీ ఎప్పటికి అందుబాటులోకి వస్తుందో తెలియడంలేదు.

### టింబర్ డిపోలో అగ్ని ప్రమాదం

సిబ్బంది తమ వరకు మంటలను అదుపుచేసుకోగలిగారు. అయితే పక్కనే ఉన్న గడ్డి, చెత్త, కంప చెట్లకు మంటలు అంటుకొని వ్యాపించాయి. సమీపంలోని టింబర్ డిపోకు మంటలు అంటుకున్నాయి. విద్యుత్తు సబ్‌స్టేషన్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అయితే ఆ సమయంలో అగ్నిమాపక యంత్రం తోటరావులపాడులో జరిగిన అగ్నిప్రమాదంలో మంటలు ఆర్పేందుకు వెళ్లింది. దీంతో అగ్నిమాపక అధికారి తలసిల శ్రీనివాసరావు విజయవాడ ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. విజయవాడ నుండి అగ్నిమాపక యంత్రం రావడం ఆలస్యం కావడంతో టింబర్ డిపోను మంటలు చుట్టుముట్టాయి. రాత్రి 11 గంటల సమయం వరకూ కూడా అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేసేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. కంచికచర్ల, జగ్గయ్యపేట, విజయవాడకు చెందిన నాలుగు ఫైర్ ఇంజన్లు, సిబ్బంది మంటలను అదుపుచేస్తున్నారు. సాయంత్రం 6 గంటల వరకు కూడా ఇంకా మంటలు అదుపులోకి రాలేదు. టింబర్ డిపోలోని విలువైన చెక్కలు, కలప ఎక్కువ భాగం అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు రూ.50 లక్షల మేర ఆస్తి నష్టం వాటిలినట్లు అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు తెలిపారు. మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చేందుకు రాత్రి 11 గంటల వరకు సమయం పట్టొచ్చని ఆయన తెలిపారు.

### బ్యాంకుల్లో పెన్షన్లు జమ

సచివాలయాలకు వెళ్లనవసరం లేదన్నారు. సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తీసుకునే చర్యలపై ఆయన ఆదివారం జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా అధికారితో కలిసి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా ప్రతినిధులతో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో 2 లక్షల 36 వేల మందికి పైగా సామాజిక భద్రతా పించన్లను పంపిణీ చేయాల్సి ఉందన్నారు. వద్ధాప్య, వితంతువు, మత్స్యకారులు, డప్పు వాయిద్య, ఇతర కళాకారులు, విభిన్న ప్రతిభావంతులు, సైనిక వెల్ఫేర్, ఒంటరి మహిళ, కల్లుగీతకార్మికులు, చర్మకార వత్తికారులు, నేతకార్మికులు, ట్రాన్‌జెండర్స్, అభయ హస్తం, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తదితరులకు పెన్షన్లు పంపిణీ చేస్తామన్నారు. పెన్షన్ల పంపిణీపై రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి శాఖ ఉన్నతాధికారులు మార్గదర్శకాలను జారీ చేసినట్లు చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మార్గదర్శకాలకు అనుగుణంగా పింఛన్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పింఛనుదారులకు ఆధార్ కార్డుతో అనుసంధానమైన బ్యాంక్ ఖాతా ద్వారా పెన్షన్ నగదును మే 1న ఉదయం 8.30 గంటల నుంచి జమ చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. డోర్ టు డోర్ పంపిణీ చేయవలసిన పెన్షన్‌దారుల జాబితా, బ్యాంక్ ఖాతాల ద్వారా పంపిణీ చేయాల్సిన పెన్షనర్ల జాబితా ప్రతి సచివాలయానికి అందుతుందని వివరించారు. బ్యాంకు ఖాతాల ద్వారా నగదు చెల్లించడంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని లీడ్ బ్యాంకు అధికారులను కోరినట్లు చెప్పారు. బ్యాంకు ఖాతా ద్వారా ఏ కారణంతోనైనా బదిలీ కానివారికి మే 3న నగదు రూపంలో ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. మీడియా సమావేశానికి ముందు సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీకి తీసుకోవాల్సిన చర్యలపై డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, గ్రామ వార్డు సచివాలయ జిల్లా అధికారి కె.అనురాధ, జిల్లాకు చెందిన ఎంపీడీవోలతో కలెక్టర్ ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

### రూ.14.11 కోట్ల ఆభరణాలు స్వాధీనం

కమిషనర్ శైలజకు అధికారులు సమాచారం అందించారు. నందిగామ ఆర్‌డిఒ, ఆదాయ పన్ను, వాణిజ్య పన్నుల శాఖల అధికారులకు కూడా సమాచారం అందించారు. బివిసి లాజిస్టిక్స్‌కు ఆభరణాలను ఆంధ్రాలోని పలు ప్రాంతాలకు చేరవేసేందుకు అనుమతి లేనట్లు తెలిసింది. కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అనుమతులు ఉన్నట్లు తెలిసింది. దీనిపై అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. పట్టుబడిన లాజిస్టిక్స్ వాహనాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణకు తరలించారు. దీనిపై కేసు నమోదు కాలేదని, ఇంకా సంబంధిత అధికారులు దర్యాప్తు చేస్తున్నారని ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

**ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, ఐనపూరు గ్రామం వాస్తవ్యులు ధర్మారావు బందెలకు సంబంధించిన ఎం.టెక్, బి.టెక్, డిప్లమో, 10 వ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్స్ బస్సుపై వెళ్తుండగా మార్గమధ్యంలో పడిపోయినవి. వాటి నిమిత్తం ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. కావున ఎవరికైనా దొరికితే ఈ క్రింది చిరునామా కు సంప్రదించగలరు.

ధర్మారావు బందెల
ఐనపూరు గ్రామం,
పమిడిముక్కల మండలం
కృష్ణా జిల్లా - 521247
సెల్ నంబర్ :9014385356

## టిడ్కో లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి కృషి : వెనిగండ్ల

**ప్రజాశక్తి - గుడివాడ** : ఎమ్మెల్యే కొడాలి నాని టిడ్కో గృహాల విషయంలో లబ్ధిదారులను మోసం చేశాడని తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అక్కడ సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము అన్నారు. ఆదివారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో టిడ్కో లబ్ధిదారులతో సమీక్షా సమావేశాన్ని మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడ్కో గృహాలకు అన్ని మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. తాగునీరు ఏర్పాటు, పోలీసు స్టేషన్, క్రీడా ప్రాంగణం, ప్రత్యేకంగా బస్టాండు తదితర వసతులను కల్పిస్తామన్నారు. అనంతరం ఫ్రూట్ మార్కెట్ వైసిపి నాయకులు 100 మందికి టిడిపి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగం ప్రసాద్, బుజ్జి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఖాతాల్లో పింఛన్లు జమ : కలెక్టర్

**ప్రజాశక్తి కలక్టరేట్ ( కష్ణా)** : జిల్లాలో ఏప్రిల్ నెల పింఛన్లు మే 1న వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తామని, బ్యాంక్ ఖాతా లేని వారికి వారి ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేస్తామని, పింఛన్ల కోసం సచివాలయాల వద్దకు పింఛనుదారులు రానవసరం లేదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ ఆదివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్థానిక క్యాంప్ కార్యాలయం (కలెక్టర్ బంగ్లా) నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వద్ధాప్య, వితంతు, వికలాంగ తదితర 16 రకాల పింఛనుదారులు జిల్లాలో మొత్తం 2,43,400 లక్షల మందికి 71.75 కోట్ల రూపాయలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో పింఛన్దారులలో 75 మందికి బ్యాంకు ఖాతాలు ఉన్నాయని, వారికి పింఛన్లు మే ఒకటో తేదీనే వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తామన్నారు. బ్యాంక్ ఖాతాలు లేని వారితోపాటు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, దివ్యాంగులు, బెడ్ రీడెన్ వారికి వారి ఇళ్ల వద్దనే మే 1 నుండి 5 తేదీ వరకు సచివాలయ ఉద్యోగుల ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.కావున పించన్దారులు ఎవ్వరూ పింఛన్ల కోసం సచివాలయాల వద్దకు రానవసరం లేదని కలెక్టర్ తెలిపారు. డిఆర్‌డిఎ పిడి పి ఎస్ ఆర్ ప్రసాద్, డిపిఓ నాగేశ్వర నాయక్, జడ్పీ సీఈవో ఆనంద్ కుమార్, ఎల్ డి ఎం జయవర్ధన్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు .

## కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : మండలంలోని వేమవరం గ్రామంలో వేచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి సుమారు 30 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబడులు తీర్చుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్‌బాబు తెలిపారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలుగకుండా తగు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## చంద్రబాబు మాయమాటలు నమ్మొద్దు : కొడాలి

కొడాలి నానికి తిలకం దిద్దుతున్న మహిళలు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : చంద్రబాబునాయుడు చెప్పే మాయమాటలు నమ్మొద్దని కొడాలి నాని అన్నారు. మండలంలోని వేమవరం, ఉలవలపూడి, గుడ్లవల్లేరు గ్రామాల్లో ఎమ్మెల్యే కొడాలి నాని ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులతో కలిసి ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర అభివద్ధికి ప్రజల మంచి కోసం సీఎం జగన్ చేసిన కార్యక్రమాలను వివరిస్తూ రాబోయే ఐదేళ్లలో సీఎం జగన్ ప్రభుత్వం చేసే కార్యక్రమాలను ప్రజానీకానికి తెలియజేస్తూ ఎమ్మెల్యే నాని గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి పథకాలు అందాలంటే జగనన్నను గెలిపించాలని కోరారు. పేదలు, సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలంటే జగనన్నకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. చెయ్యగలిగే హామీలు ఇస్తూ జగన్ మేనిఫెస్టో విడుదల చేశారని....చంద్రబాబు ఆయన కూటమి దగాకు మారుపేరనీ కొడాలి నాని దుయ్యబట్టారు. ప్రజల నమ్మకం పొందిన సీఎం జగన్ రెండవసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని జోస్యం చెప్పారు. ఎన్నికల్లో ప్రజలందరూ ఫ్యాను గుర్తుపై తమ రెండు ఓట్లను నొక్కి..... ఎమ్మెల్యేగా నన్ను.....ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్ లను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కొడాలి నాని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండల వైసీపీ అధ్యక్షుడు శాయన రవి, ఎంపీపీ కొడాలి సురేష్, వైస్ ఎంపీపీ పోలగాని రమాదేవి, సీనియర్ వైసీపీ నాయకులు పాలేటి చంటి, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపధ్యక్షుడు జాన్ బెన్నీ లింగం, జిల్లా వ్యవసాయ కమిటీ సలహాదారు పెన్నేరు ప్రభాకర్ రావు, యువజన విభాగ అధ్యక్షుడు గుదేరవి తదితరులు పాల్గొన్నారు

## మెరిట్ విద్యార్థినికి అభినందనలు

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

**ప్రజాశక్తి-చల్లపల్లి.** మండల పరిధిలోని వక్కలగడ్డకు చెందిన కనుపర్తి భావజ్ఞ సాయి పదవ తరగతిలో 597 మార్కులతో స్టేట్ మూడవ ర్యాంక్, కృష్ణాజిల్లాలో ఫస్ట్ ర్యాంక్ సాధించటంతో ఆదివారం వివిధ సంఘాలు ఆమెను సన్మానించాయి. అభినందన సభకు ఏపీ సెక్రటేరియట్ లో న్యాయశాఖ జాయింట్ సెక్రటరీ వెలగపల్లి వెంకటేశ్వరావు, రాష్ట్రపతి అవార్డ్ గ్రహీత కొక్కిలిగడ్డ మణిప్రభాకరరావులు ముఖ్యఅతిథిలుగా హాజరై మాట్లాడుతూ కూలిని సైతం కలెక్టర్ గా మార్చగలిగినది తక్కువ స్థాయి నుండి ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్లగలిగేది విద్య మాత్రమే అన్నారు. భావజ్ఞ ప్రతిభ వెనుక తల్లిదండ్రుల కషి ప్రశంసనీయం అన్నారు .తదుపరి భావజ్ఞ ను శాలువా,పూలబొకే, మరియు ఆక్స్ఫర్డ్ లెర్నర్స్ డిక్షనరీస్ ను బహుకరించారు. విశ్రాంత ఈఓఆర్‌డి , ఏపీ చైతన్య వేదిక కన్వీనర్ దాసి సీతారామరాజు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో అడ్డాడ ప్రసాద్,ఉప్పల సాంబశివరావు,అల్లూరి బాబూరావు, విశ్రాంతి గహ నిర్మాణ సంస్థ ఏఈ బసవ శంకరరావు, గ్రామ రెవెన్యూ అధికారి ఓలేటి నాగమల్లేశ్వరరావు, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు అవనిగడ్డ ఈశ్వరరావు, ఏ శివకుమార్ రాజా, భావజ్ఞ తల్లిదండ్రులు వీరవెంకటేశ్వరావు, అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మేయర్‌కు సన్మానం

**ప్రజాశక్తి-పెదపారుపూడి** : తెలంగాణా రాష్ట్రం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ ను మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామంలోని తన స్వగహంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి వర్ల కుమార్ రాజా, ఆ గ్రామ సర్పంచ్ సప్పిడి సమీరా కిషోర్ ఆధ్వర్యంలో ఆదివారం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు పునుకొల్లు రమేష్, సప్పిడి కిషోర్‌లు మాట్లాడుతూ కష్ణాజిల్లా ఆగిరిపల్లి గ్రామంలో జన్మించిన నీరజ పెదపారుపూడి గ్రామ వాస్తవ్యులు పునుకొల్లు రామ బ్రహ్మంతో వివాహం జరిగిందన్నారు. అనంతరం వ్యాపార నిమిత్తం ఖమ్మంలో జీవిస్తూ నగర మేయరవ్వడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల మాజీ అధ్యక్షుడు సూరపునేని వెంకట రమణబాబు, ఆ గ్రామ మాజీ సర్పంచులు గారపాటి బాబురావు, గారపాటి శ్రీలక్ష్మి, నాయకులు మేడేపల్లి రవి, నాగన బోయిన గాంధీ, శాయల వాసు, చాపరాల పున్నయ్య, పునుకొల్లు కన్నబాబు పాల్గొన్నారు.

## ఓటరు స్లిప్పుల పంపిణీకి చర్యలు

**ప్రజాశక్తి-గన్నవరం** : గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం ఓటరు సమాచార స్లీప్పులు ఈనెల 27 నుంచి మే 5 వరకు పంపిణీ చేస్తున్నట్లు ఎన్నికల అధికారి గీతాంజలి శర్మ ఆదివారం తెలిపారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా సంబంధిత ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేస్తారన్నారు. ఓటరు సమాచార స్లీప్పులు పంపిణీ సమయములో పాటించవలసిన నియమాలను బూత్ స్థాయి అధికారులు అందరికి తెలియచేసి ఈ కింది తెలియచేసిన షెడ్యూల్ ప్రకారం స్లిప్పులు పంపిణీ పూర్తీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. విజయవాడ రూరల్ మండలంలో 82 పోలింగ్ బూత్‌లో ఉండగా 88,878 ఓట్లు, గన్నవరం మండలంలో 86 బూత్‌లు ఉండగా 74382 ఓట్లు,బాపులపాడులో 83 బూత్ లుండగా 71954 ఓట్లు, ఉంగుటూరు మండలంలో 55 బూత్ లు ఉండగా 43,840 ఓట్లు ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 306 పోలింగ్ స్టేషన్లు ఉండగా 2,79,054 ఓటర్లు ఉన్నారని ఆమె వివరించారు.

## ట్రాఫిక్ పోలీసులకు కిట్లు పంపిణీ

**ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్** : విధి నిర్వహణలో భాగంగా మండు టెండను ఎక్కచేయకుండా రోడ్డుపై నిలబడి ప్రజారవాణా వ్యవస్థను క్రమబద్ధీకరిస్తూ భాగభగలాడే భానుడి ప్రతాపాన్ని భరిస్తూ అనునిత్యం రోడ్డుపై అలసిపోతున్న ట్రాఫిక్ పోలీసు వారికి మైత్రీ ఫౌండేషన్ ద్వారా ఆదివారం చలువ కళ్ళద్దాలు,మాస్క్ లు, బాదంపాలు, వాటర్ బాటిల్, స్వీట్స్ మొదలైన వస్తువులుతో కూడిన కిట్స్ ను బందరు ట్రాఫిక్ ఇంచార్జి డిఎస్పీ రమేష్ బాబు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమానికి మైత్రీ ఫౌండేషన్ సభ్యులు రిలాక్స్ ప్రసాద్, పట్టాభి స్వీట్స్ అధినేత శ్రీకాంత్ సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా మైత్రీ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి డిఎస్పీ మరియు ట్రాఫిక్ సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు కె వేణుకుమార్, కార్యదర్శి రాధాకష్ణ, సభ్యులు రిలాక్స్ ప్రసాద్, వక్కంటి రమాదేవి, తేజ,రహీమ్ మాస్టారు పాల్గొన్నారు.

## ఫణి శ్రీనివాస్‌కు అవార్డు

**ప్రజాశక్తి-గన్నవరం** : డాక్టర్ లింగయాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ నుండి డైరెక్టర్ ఆర్ అండ్ డి అడ్మినిస్ట్రేషన్ కె. ఫణి శ్రీనివాస్... ఐఐటి మద్రాస్ రీసెర్చ్ పార్క్‌లో మెరిట్ స్థాయిలో అత్యుత్తమ పరిశోధకుడు, నాయకత్వ ప్రతిష్టాత్మక అవార్డును శనివారం మద్రాసు ఐఐటీలో అందుకున్నారు. సెషన్ చైర్‌గా వివిధ సంస్థలలో పరిశోధనా వ్యక్తిగా ప్రాజెక్ట్‌లు, పరిశోధన, వినూత్న ప్రదర్శనలలో అతని అద్భుతమైన పనితీరు ఆధారంగా, అలాగే ఐఐటీ మద్రాస్ రీసెర్చ్ బ్లాక్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన ముఖ్యమైన అంశాన్ని నిపుణులకు అందించారు. శ్రీనివాస్ ఉత్తమ శాస్త్రవేత్తగా, ఉత్తమ పరిశోధకుడిగా, ఉత్తమ ఇంజనీర్‌గా, ఉత్తమ విద్యావేత్తగా, లైఫ్‌టైమ్ టెక్నికల్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకోవడం ద్వారా ప్రశంసలు అందుకున్నారు..

## వైసిపి పాలనకు చరమగీతం పాడాలి : కొనకళ్ల

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగిస్తున్న వైఎస్‌ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని టిడిపి జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు పిలుపునిచ్చారు. శనివారం రాత్రి అవనిగడ్డలో నియోజకవర్గస్థాయి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న క్లిష్ట పరిస్థితుల్లో ఆధారంగా టిడిపి జనసేన బిజెపి లు కూటమిగా ఏర్పడ్డాయని అన్నారు. ఈ సందర్భంగా కోడూరు మండలం మందపాకల గ్రామం నుండి మాజీ సర్పంచ్ బెల్లంకొండ రాంబాబు తన అనుచరులతో వచ్చి కొనకళ్ళ నారాయణరావు సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. అదేవిధంగా పులిగడ్డ నుండి సింగోతు రమణ బెజవాడ రామారావు వాళ్ళంత పాలెం గ్రామం నుండి బొడుగు సుబ్బారావు బెల్లంకొండ కుటుంబరావు అవనిగడ్డ ఏడవ వార్డు నుండి షేక్ గౌస్ షేక్ రహీం యాసిన్ షేక్ మేర తదితరులు తమ మిత్రబందాలతో కలిసి పార్టీలోకి చేరగా వారికి నారాయణరావు పార్టీ కండువాలు కప్పి దాదాపు 100 కుటుంబాల వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై బొబ్బ గోవర్ధన్, మోపిదేవి మండల జడ్పిటిసి మేడ బలిమి మల్లికార్జునరావు, చల్లపల్లి సర్పంచ్ పైడి పాముల కష్ణకుమారి, కే కొత్తపాలెం సర్పంచ్ మాధవి, కొక్కిలిగడ్డ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, దివి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు మండల బాలవర్ధిరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొనకళ్ళ నారాయణరావు

## పెదగుడుమోటులో ఇంటింటి ప్రచారం

**ప్రజాశక్తి-కోడూరు** : రాష్ట్రంలో మహిళా సాధికారత ఎన్డీయే కూటమి అభ్యర్థులతోనే సాధ్యమని మండలి బుద్ధ ప్రసాద్ కోడలు సాయి సుప్రియ అన్నారు. ఆదివారం అవనిగడ్డ నియోజకవర్గ కూటమి అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి విజయాన్ని కోరుతూ మండల పరిధిలోని పెదగుడుమోటు గ్రామంలో ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుపై రెండు ఓట్లు వేసి మండలి బుద్ధ ప్రసాద్ ని, వల్లభనేని బాలశౌరి ని అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి మండల పార్టీల అధ్యక్షులు తెలుగు మహిళలు వీర మహిళలు జన సైనికులు, పాల్గొన్నారు.

## బందరు అభివృద్ధే లక్ష్యం : కొల్లు రవీంద్ర

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా)** : మచిలీపట్నం నియోజక వర్గ అభివద్ధే తన ఆకాంక్ష అని కూటమి అభ్యర్థి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ఆదివారం 3, 4, 5 డివిజన్‌లలో రవీంద్ర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మచిలీపట్నం కూటమి అభ్యర్థిగా అవకాశం ఇస్తే మచిలీపట్నం అని గర్వంగా చెప్పుకునే విధంగా బందరు రూపురేఖలను మారుస్తామని అని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో కష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, జనసేన ఇంచార్జ్ బండి రామకష్ణ,బిజెపి ఇంచార్జ్ పంతం గజేంద్ర,కొనకళ్ల బుల్లయ్య ,ఆయ డివిజన్ ల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
సోమవారం
29 ఏప్రిల్ 2024



## కళ్లం వెంకటేశ్వరరావును గెలిపించాలని కరపత్రాల పంపిణీ

**ప్రజాశక్తి-ఉంగుటూరు :** ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై పోరాటం చేసే వ్యక్తులను గెలిపించాలని సిపిఎం ఉంగుటూరు మండల పార్టీ కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు కోరారు. ఆదివారం మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో ఇంటింటికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి కళ్ళం వెంకటేశ్వరరావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కళ్ళం చేసిన పలు రకాల పోరాటాలు సాదించిన విజయాలు ను పరిచయం చేస్తూ ముద్రించిన కరపత్రాలు ప్రతి ఒక్కరికీ అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రాజేష్ , అజ్మీరా లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు

## కైలేకు మరో అవకాశం ఇవ్వండి : జ్ఞానమణి

**ప్రజాశక్తి-పెదపారుపూడి :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పామర్రు నియోజకవర్గ అభ్యర్థి కైలే అనిల్ కుమార్ కు మరొక అవకాశం కల్పించాలని ఆ పార్టీ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు, కైలే మాతమూర్తి, కైలే జ్ఞానమణి అన్నారు. మండలంలోని ఈదుల మద్దాల గ్రామంలో ఇంటింటి ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైఎస్ఆర్సిపి సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల సోమేశ్వరరావు, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూల్పూరి హరీష పాల్గొన్నారు.

## మోపిదేవిలో వైసిపి ప్రచారం

**ప్రజాశక్తి మోపిదేవి :** మోపిదేవి మండలం, వెంకటాపురం గ్రామంలో అవనిగడ్డ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు, అల్లుడు డాక్టర్ తన్నీరు రంగనాథ్, తనయులు సింహాద్రి వికాస్‌లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతిఒక్క హామీని అమలు పరుస్తామని హామీ ఇచ్చారు. మచిలీపట్నం పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుని, అవనిగడ్డ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబుని, అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటును అభ్యర్థించారు.

ప్రచారం నిర్వహిస్తున్న వసంత

సిపిఎం నాయకులతో ప్రచారం నిర్వహిస్తున్న బొర్రా కిరణ్

# త్రిముఖ పోటీతో మైలవరంలో హోరాహోరీ

- పట్టు నిలుపుకునే ప్రయత్నంలో వసంత
- గెలుపుపై ఆశతో తిరుపతిరావు
- సత్తాచాటే ప్రయత్నంలో కాంగ్రెస్

**మైలవరం అసెంబ్లీ నియోజకవర్గంలో ఆసక్తికర పోటీ నెలకొంది. బిజెపి, జనసేన బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఎ వసంత కష్ణ ప్రసాద్, వైసిపి అభ్యర్థి సర్నాల తిరుపతిరావు, వామపక్షాలు, ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి బొర్రాకిరణ్ మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. ఎలాగైనా మైలవరం నియోజకవర్గంపై తన పట్టు నిలబెట్టుకోవాలని వసంత కష్ణప్రసాద్ ప్రత్నిస్తున్నారు. మైలవరం అసెంబ్లీ నియోజక వర్గానికి ఓ ప్రత్యేకత ఉంది. ఇక్కడ ఓటర్లు విలక్షణ తీర్పు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. మైలవరంలో గెలుపొందిన వారిలో ఎక్కువమంది మంత్రులుగా పనిచేశారు. అయితే మంత్రులుగా పనిచేసిన ఏ ఒక్కరినీ ఓటర్లు తిరిగి గెలిపించలేదు. సిపిఎం, సిపిఐ, ఇండియా వేదిక బలపరచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్రా కిరణ్ ప్రధాన పార్టీలకు ధీటుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.**

ప్రజాశక్తి - మైలవరం

ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి అభ్యర్థి సర్నాల తిరుపతిరావు

**పట్టు నిలుపుకొనేందుక వసంత ప్రయత్నం**

నందిగామ నియోజకవర్గానికి చెందిన వసంత వెంకట కష్ణ ప్రసాద్ 2019లో జరిగిన ఎన్నికల్లో మైలవరం నుండి పోటీచేశారు. వైసిపి తరపున రంగంలోకి దిగి టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుపై విజయం సాధించారు. ప్రస్తుత ఎన్నికలకు కొద్దిరోజులు ముందు వసంత వైసిపిని వీడి టిడిపి కూటమి అభ్యర్థిగా బరిలో దిగారు. వైసిపిలో ఉన్నప్పుడు మాజీ మంత్రి దేవినేని, టిడిపి అధినేత చంద్రబాబు, లోకేష్‌పై పలు విమర్శనాస్త్రాలు సంధించారు. తమపై వసంత కృష్ణ ప్రసాద్ అక్రమ కేసులు బనాయించారని పలువురు టిడిపి నేతలు ఆరోపిస్తూ పార్టీలోకి ఆయన రాకను తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే అనతికాలంలోనే ఎవరైతే తనపై విమర్శనాస్త్రాలు సంధించారో వారిని తనవైపు తిప్పుకోగలిగారు. ఉప్పు - నిప్పుగా ఉన్న దేవినేని ఉమా, వసంత ఒక్కటైనట్లుగా వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గంలో తన పట్టు కొనసాగించేందుకు వసంత వ్యూహ రచనలు చేస్తున్నారు. టిడిపిలోని కొంతమంది నాయకులు సహకరించినా, సహకరించకపోయినా గతంలో తనతో ఉన్న వైసిపిలోని కొంతమంది ముఖ్య నాయకులు సహకరిస్తారనే ధీమాతో ఉన్నారు. ఆత్మీయ సమావేశాల పేరుతో నియోజకవర్గాన్ని ఒకసారి చుట్టి వచ్చారు. వైసిపి ప్రభుత్వంలో అభివద్ధి జరగలేదని, అమరావతి రాజధానిగా ఉండాలని చెప్పానని, నియోజకవర్గ అభివద్ధి కోసం నిధులు అడిగితే ఇవ్వలేదని సిఎం వై.ఎస్.జగన్మోహనరెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. రాష్ట్రానికి చంద్రబాబు అవసరం ఉందని ప్రచారం చేస్తూ ముందుకు సాగుతున్నారు. టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు తనను గెలిపిస్తాయని ధీమాగా ఉన్నారు. వసంతతో పాటు ఆయన కుటుంబీకులు కూడా నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నందిగామ నియోజకవర్గానికి చెందిన వసంత కృష్ణ ప్రసాద్, దేవినేని ఉమా స్థానికేతరులు కావడం మైనస్ పాయింట్‌గా మారింది. వలసనేతలు నియోజకవర్గ అభివద్ధిని పక్కనపెట్టి సహజ వనరులను దోచుకెళుతున్నారని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు.

**ఊపందుకున్న వైసిపి ప్రచారం**

నిన్న మొన్నటి వరకు సాదాసీదాగా సాగిన వైసిపి ప్రచారం ప్రస్తుతం కాస్త జోరందుకుంది. మైలవరం జడ్‌పిటిసిగా ఉన్న సన్నాల తిరుపతిరావుకు వైసిపి అధిష్టానం అభ్యర్థిగా బరిలో నిలిపింది. ప్రారంభంలో కొంతమంది వైసిపి నాయకులు సహకరించకపోవడంతో ప్రచారంలో వెనుకబడ్డారు. తాను అతి సామాన్యుడనని, తనకు మద్దతు ఇవ్వాలని ప్రచారం చేసుకుంటున్నారు. మరోవైపు మాజీ ఎంఎల్ఎ జ్యేష్ట రమేష్ బాబు, ఆయన తనయుడు శ్రీనాథ్ కూడా తిరుపతిరావు విజయం కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీ పరిశీలకుల సహాయంతో నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. తిరుపతిరావు కుటుంబ సభ్యులు కూడా ప్రచారంలో దిగారు. స్థానికుడు కావడం కలిసి వచ్చే అంశం.

**కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం**

సిపిఎం, సిపిఐ, ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్రా కిరణ్ ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. కమ్యూనిస్టుల శ్రేణులతో కలిసి ప్రచారాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు నిర్వహించారు. స్థానిక నేత కావడంతోపాటు టిడిపి, వైసిపి అధికారంలో ఉన్న సమయంలో ప్రజల పక్షాన పోరాటాలు చేశారు. అధికారంలోకొస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రచారం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.

# సెంట్రల్‌లో డిస్నీల్యాండ్ వార్

- పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని సిపిఎం సుదీర్ఘ పోరాటం
- కబేళా పేరుతో కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నంలో వైసిపి
- ఉద్యమకారులను జైల్లో పెట్టిన టిడిపి

ప్రజాశక్తి - విజయవాడ

**విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన 57 ఎకరాల విస్తీర్ణంలోని డిస్నీల్యాండ్ స్థలంపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. ప్రస్తుత ఎన్నికల్లో సెంట్రల్ నియోజకవర్గంలో ఇదే ప్రధాన అంశంగా మారింది. ఈ అంశం అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిలను ఇరుకునపెట్టేదిగా తయారైంది. దీనిపై సిపిఎం, ఇతర వామపక్ష పార్టీలు సుదీర్ఘకాలంగా పోరాడుతున్నాయి.**

ఎగ్జిబిషన్ నిర్వహించుకునేందుకు 'సిబార్' అనే ఒక ప్రయివేటు సంస్థకు ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం, విజయవాడ నగర పాలక సంస్థ పాలకపక్షం 25 ఏళ్లపాటు లీజుకు ఇచ్చాయి. ఈ స్థలంలో సిబార్ సంస్థ డిస్నీలాండ్ ఏర్పాటు చేసింది. స్విమ్మింగ్ పూల్‌తోపాటు వివిధ రకాల ఆటలు ఆడుకునేందుకు ఏర్పాట్లు చేసింది. కానీ అప్పట్లో అది నగరానికి శివారుగా ఉండడం, ఇతర కారణాలతో అది ఎక్కువకాలం సాగలేదు. లీజుకు ముందుగానే మూతపడింది. అప్పటి నుంచి ఆ స్థలం ఖాళీగానే ఉంది. ఆ ప్రాంతం పిచ్చిమొక్కలతో అడవిని తలపిస్తోంది. నాలుగేళ్ల క్రితం 57 ఎకరాల స్థలం లీజు సమయం కూడా ముగిసింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం కూడా ఆ స్థలాన్ని అలాగే వదిలేసింది. అంతేగాక ప్రభుత్వం వేలాది మందికి జగనన్న ఇళ్ల స్థలాలు ఇచ్చే సమయంలో నగరానికి దగ్గరగా ఉన్న డిస్నీలాండ్ స్థలాన్ని విస్మరించింది. ఎక్కడో సుదూరంలో సుమారు 30 కిలో మీటర్లకుపైగా ఉన్న ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పేదలకు ఉపయోగం లేకుండా పోయింది. విజయవాడ రూరల్ జక్కంపూడి, అంబాపురం, నైనవరం, నున్న, గన్నవరం మండలం కొండపావులూరు తదితర గ్రామాలకు దూరంగా స్థలాలు కేటాయించింది. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. అంతదూరంలో స్థలాలు కేటాయించడం లబ్ధిదారులను నిరాశపరచింది. డిస్నీల్యాండ్ స్థలాన్ని పంపిణీ చేయకుండా, ఎక్కడో సుదూర ప్రాంతంలో స్థలాలకు కేటాయిండంతో ప్రయోజనం లేకుండా పోయిందని లబ్ధిదారులు తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై మండిపడుతున్నారు.

**డిస్నీలాండ్, పాయకాపురం స్థలాలపై సిపిఎం ఉధృత పోరాటం**

సిపిఎం ఆధ్వర్యాన 2007 - 08లో రాష్ట్రవ్యాప్తంగా భూపోరాటాలు సాగాయి. ఆ సమయంలో పార్టీ నేత సిహెచ్.బాబూరావు నేతృత్వంలో విజయవాడ నగర పాలక సంస్థకు చెందిన 11 ఎకరాల పాయకాపురం చెరువు స్థలం, నిరుపయోగంగా ఉన్న 57 ఎకరాల డిస్నీల్యాండ్ స్థలం కోసం ఉధృత పోరాటం సాగింది. ఇళు లేని పేదలకు ఆ స్థలాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ నెల రోజులపాటు వివిధ రూపాల్లో ఉవ్వెత్తున ఉద్యమం సాగింది. ఈ ఉద్యమంలో ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. పాయకాపురం చెరువు స్థలంలో పేదలు ఏకంగా గుడిసెలు వేసుకున్నారు. గుడిసెల్లోనే పాలు పొంగించడం, గృహ ప్రవేశాలు చేయడం వంటి కార్యకలాపాలు నిర్వహించారు. రాత్రి సమయంలో దీపాలు వెలిగించుకొని వాటిల్లోనే నివాసం ఉండడం అప్పట్లో పెద్ద చర్చనీయాంశమైంది. దీంతో అప్పటి టిడిపి ప్రభుత్వం ఉద్యమకారులపై పోలీసులను ప్రయోగించి తీవ్ర నిర్బంధాన్ని విధించింది. పోలీసులతో దమనకాండకు దిగింది. దీంతో పలువురు గాయపడ్డారు. ఉద్యమ సయయంలో మదీనా అనే వ్యక్తి మరణించడం తీవ్ర చర్చనీయంశమైంది. ఉద్యమానికి నేతృత్వం వహించిన సిహెచ్.బాబూరావు, పార్టీ నాయకులు డి.దుర్గారావులతోపాటు మొత్తం 11 మందిపై కేసులు బనాయించింది. ఏకంగా రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపింది. సిపిఎం నేతలు నాలుగు రోజులపాటు సెంట్రల్ జైలులో ఉంచింది. పోలీసుల వేధింపులు, అక్రమ కేసుల బనాయింపు, తీవ్ర వత్తిడులను సైతం లెక్కచేయకుండా ఉద్యమాన్ని ఉధృతం చేయడంతో టిడిపి ప్రభుత్వం దిగి వచ్చింది. నగరపాలక సంస్థకు చెందిన 180 బృందాలను ఏర్పాటు చేయించి సర్వే చేయించింది. నగర వ్యాప్తంగా ఇళ్లు లేని 47 వేల మందిని గుర్తించింది. గుర్తించిన వారందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని ప్రకటించింది. ఏకంగా లబ్ధిదారులను ఫొటోలు తీసి స్థలాలు ఇస్తామని నమ్మబలికింది. కానీ ఆ తర్వాత టిడిపి ప్రభుత్వం పేదలను మోసం చేసింది. ఆ తర్వాత 2019-20లో కోవిడ్‌కాలంలో కూడా డిస్నీల్యాండ్ స్థలాన్ని పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని సిపిఎం నేతృత్వంలో రోజుల తరబడి ప్రజలు ఉద్యమించారు. ఈ స్థలం విషయమై రోజురోజుకూ ఉద్యమం బలపడుతున్న నేపథ్యంలో ప్రస్తుత వైసిపి సెంట్రల్ సిట్టింగ్ ఎంఎల్ఎ మల్లాది విష్ణు, నగరపాలక సంస్థలోని అధికార వైసిపి పాలకవర్గం వారు ఈ స్థలాన్ని కబేళాకు కేటాయించాలనే ప్రతిపాదనను కౌన్సిల్ అజెండాలోకి తీసుకువచ్చారు. దీనిపై సిపిఎం, ఇతర రాజకీయపక్షాలు కౌన్సిల్‌లోనూ, బయట కూడా పెద్దఎత్తున ఉద్యమించాయి. ఈ స్థలాన్ని పేదలకు పంపిణీ చేయాలని స్థానిక ప్రజలను కలుపుకొని సిపిఎం వివిధ రూపాల్లో పెద్దఎత్తున పోరాటాలు నిర్వహించింది. అక్కడ కబేళా పెట్టొదని డిమాండ్ చేస్తోంది. ఇటీవల వరకు కూడా ఆందోళనలు జరుగుతూనే ఉన్నాయి.

**ఎన్నికల అజెండాగా డిస్నీలాండ్ స్థలం**

ఎన్నికల్లో తమను గెలిపిస్తే డిస్నీల్యాండ్ స్థలాన్ని పేదలకు పంపిణీ చేయించే బాధ్యత తీసుకుంటామని కాంగ్రెస్, సిపిఐ, ఇండియా వేదిక తరపున పోటీచేస్తున్న సిపిఎం అభ్యర్థి సిహెచ్.బాబూరావు స్పష్టం చేశారు. ప్రచార సమయంలోనూ ఇండియా వేదిక నేతలు ఇదే విషయాన్ని ప్రజలకు వివరిస్తున్నారు. ప్రభుత్వంపై పోరాడి డిస్నీల్యాండ్ స్థలంతో పాటు వాంబేకాలనీలో ఖాళీగా ఉన్న అపార్టుమెంట్లలోని 500 ప్లాట్లను పేదల పంపిణీ చేయిస్తామని ప్రకటించారు. దీంతో అధికార వైసిపి, ప్రధాన ప్రతిపక్షం టిడిపిలకు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. ఎవరైతే డిస్నీల్యాండ్‌ను ఇళ్ల స్థలాలుగా కేటాయిస్తారో వారికే తాము ఓటు వేస్తామని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

## బిజెపికి కొమ్ముకాస్తున్న పార్టీలను ఓడించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. రఘు

**ప్రజాశక్తి-గన్నవరం :** దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో ఒక విచిత్రమైన పరిస్థితి ఉందనీ, రాష్ట్రంలో బాహాబాహీగా తలపడుతున్న ప్రధాన కూటములు రెండూ వాస్తవానికి బిజెపికి కొమ్ముకాస్తున్నాయని అందువల్ల వాటిని ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. రఘు పిలుపునిచ్చారు. ఇండియా వేదిక సిపిఐ కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ప్రజానాట్య మండలి కళాకారులు ముస్తాబాద, సూరంపల్లి, చనుపల్లివారిగూడెం, సావర గూడెం, మాదలవారిగూడెం గ్రామాల్లో కళారూపాల ద్వారా ప్రచారం నిర్వహించారు. ముస్తాబాద్‌లో రఘు మాట్లాడుతూ...ప్రజలమీద ఎడాపెడా దాడిచేస్తున్న బిజెపికి పార్టీకి కుడిఎడమలుగా ఆ పార్టీలు నిలబడ్డాయన్నారు. నిజానికి ఈ

ఎన్నికల యుద్ధం వైఎస్ఆర్సిపికి, టిడిపి, జనసేనకీ మధ్య కాదు. ఆ పార్టీలకూ ప్రజలకూ మధ్య జరిగే యుద్ధం ఇదన్నారు. గత పదేళ్లుగా ఈ రాష్ట్రాన్ని పాలించిన ఈ పార్టీలు విభజన చట్టం లోని హామీలను అమలు చేయించుకోడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ఏనాడూ నిలదీయలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బెజవాడ తాతాబ్బాయి, రమేష్, కళ్ళం రాంబాబు, కైలే ఏసుదాసు, కళ్ళం కోటయ్య పాల్గొన్నారు. కళాకారులు నత్య రూపకాలు, పాటలు, డాన్సులతో ప్రజలను ఆలోచింపజేశారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు కొండబాబు బందానికి నాయకత్వం వహించారు.

## రైతుల సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం

- సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

**ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ :** బాపులపాడు మండలం మల్లవల్లిలో పేద రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వైసిపికి ఓటు అడిగే అర్హత లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు అన్నారు. ఇండియా వేదిక సిపిఐ కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు,మచిలీపట్నం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గొల్లు కష్ణ ఆదివారం కొత్తపల్లి కే.సీతారామపురం, నరసింహ పాలెం, కొయ్యూరు, బొమ్మలూరు, మల్లవల్లి, బిళ్ళనపల్లి గ్రామాల్లో విస్తతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ.. తెలుగుదేశం హయాంలోనూ, వైసీపీ హయాంలోనూ మల్లవల్లి రైతులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. భూములు తీసుకున్న వారికి న్యాయం చేయకుండా అన్యాయం చేశారని మండిపడ్డారు. మళ్లీ కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకోవడానికి రెండు పార్టీల వారు వస్తున్నారని వారికి తగిన గుణపాఠం చెప్పే విధంగా ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. అధికార బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి వేస్తుందని తెలిపారు. ద్రవ్యోల్బణంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని లక్ష్యంగా చేసుకుని, ఆయన ఒక 'మెహెంగాయ్' (ద్రవ్యోల్బణం) మనిషి అని పేర్కొన్నారు. 'రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ నేతలు, అభ్యర్థులు చెబుతున్నారని అయితే ప్రధాని మోదీ మాత్రం దీన్ని కొట్టిపారేస్తున్నారు. ఇది వారి వ్యూహం' అని అన్నారు. బిజెపికి ఊడిగం చేస్తున్న టిడిపి వైసిపిలకు గుణపాఠం చెప్పాలని నీతివంతమైన రాజకీయాలు చేస్తున్న సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అదేవిధంగా మచిలీపట్నం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గొల్లు కష్ణకు హస్తం గుర్తుపై ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాదల వెంకటేశ్వరరావు, పంచకర్ల రంగారావు, బేతా శ్రీనివాసరావు, పోలి నాయుడు, నరసింహ, నల్లి ఆంజనేయులు, ఏసు పాదం, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

- సిపిఎం విజయవాడ సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావు

**ప్రజాశక్తి-విజయవాడ :** మేనిఫెస్టో, ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం విజయవాడ సెంట్రల్ అభ్యర్థి సిహెచ్ బాబురావు అన్నారు. విజయవాడ 58వ డివిజన్‌లోని అజిత్ సింగ్ నగర్, వడ్డెర కాలనీ, పి అండ్ టీ కాలనీ, షాదీ ఖానా ఏరియా, ఇందిరా నాయక్ నగర్ తదితర ప్రాంతాల్లో సిహెచ్ బాబురావు, ఇండియా వేదిక పార్టీల నేతలు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ బాబురావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాత హామీలు అమలు చేయకపోగా కొత్త హామీలు ఇవ్వటం బూటకం అన్నారు. విజయవాడ నగరానికి వైసీపీ, టిడిపి, బిజెపి పార్టీలు ఎన్నో వాగ్దానాలు చేశాయి. వీటన్నిటిని గాలికి వదిలేసారన్నారు. రాజధాని అమరావతిని, విజయవాడను అభివద్ధి చేస్తామని నమ్మబలికిన తెలుగుదేశం గ్రాఫిక్స్ కే పరిమితం అయ్యిందన్నారు. బిజెపి రాష్ట్రాన్ని, అమరావతిని, విజయవాడని నాశనం చేసిందని, మోడీ చెంబుడు నీళ్ళ, గుప్పెడు మట్టి ఇచ్చి రాష్ట్ర ప్రజల నోట్లో మట్టి కొట్టారని దుయ్యబట్టారు. 42 వేల కోట్ల రూపాయలు రాజధానికి నిధులు ఇవ్వాల్సి అండగా 1500 కోట్ల రూ" ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర నుంచి నిధులు రాబట్టడంలో టిడిపి, వైసిపిలు విఫలమయ్యాయని, విభజన చట్ట ప్రకారం ఇవ్వవలసిన మెట్రో రైల్ పూర్తిగా విస్మరించారు. విజయవాడ రైల్వే స్టేషన్ ను లీజు పేరుతో బడా కంపెనీలకు కట్టబెడుతున్నారన్నారు. విజయవాడకు రావలసిన బైపాస్ రోడ్లు, హైవేలు, ఫ్లైఓవర్ బ్రిడ్జిలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని, టిడ్కో గహాలు, జగనన్న కాలనీలు, స్మార్ట్ టౌన్షిప్ లు తదితర గహ నిర్మాణ పథకాలు నత్త నడకన సాగుతున్నాయన్నారు. ఈపర్యటనలో సిపిఎం, సిపిఐ నేతలు కేవీ భాస్కరరావు, బీ.రమణారావు, కే దుర్గారావు, నిజాముద్దీన్, విజయ, సోమేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థికి ఆర్థిక సాయం

విద్యార్థి తండ్రికి సాయం చేస్తున్న దాత

**ప్రజాశక్తి - మైలవరం :** మైలవరానికి చెందిన డి.నరేంద్ర గుంటూరులోని వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ చదువుతున్నాడు. నరేంద్ర ఎంబిబిఎస్ పూర్తి చేసే వరకు ఫీజు నిమిత్తం మైలవరానికి చెందిన సురనేని సుబ్బారావు జ్ఞాపకార్థం వారి కుమారులు మోహన్‌రావు, కృష్ణ కిషోర్ దంపతులు ఆదివారం మైలవరంలో రూ.35 వేలను విద్యార్థి తండ్రి రాంబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంబిబిఎస్‌లో మంచి మార్కులు సాధించి నరేంద్ర పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు.

మృతదేహాన్ని సందర్శించిన నాయకులు (ఇన్‌సెర్ట్‌లో) మృతుడు లింగయ్య (ఫైల్)

## కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి లింగయ్య మృతి

**ప్రజాశక్తి - చందర్లపాడు:** మండల కేంద్రమైన చందర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యుడు సందిపోగు లింగయ్య(63) శనివారం రాత్రి గుండె నొప్పితో మృతిచెందారు. మృతదేహాన్ని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ, జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి చనుమోలు సైదులు సందర్శించిన నివాళులర్పించారు. లింగయ్య మతికి కౌలు రైతు సంఘం నాయకులు తుమ్మల నాగేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు, అరిగెల శ్రీనివాసరావు, సిపిఎం కమిటీ సభ్యులు కె.సీతరావమ్మ, బి, శివమ్మ తదితరులు సంతాపం తెలిపారు. 2011లో కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టి రైతులకు వ్యవసాయ రుణాల మంజూరు చేయించడం కోసం బ్యాంక్ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి బ్యాంకు రుణాలు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారు.

వివాహానికి సాయం చేస్తున్న దృశ్యం

## ఆర్థిక సాయం

**ప్రజాశక్తి విస్సన్నపేట :** విసన్నపేట మండలం కొర్లమండ గ్రామంలో నూర్ భాషా (లేటు) ఆయన మూడవ కుమార్తె నూర్ గాలిబీ వివాహ ఖర్చుల నిమిత్తం టిడిపి విజయ వాడ పార్లమెంటరీ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎన్ఆర్ఐ వల్లభనేనిగిరికి విషయం తెలియగానే రూ.25 వేలు వివాహ ఖర్చు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడిన కొర్లమండ గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకటేశ్వరరావును పరామర్శించిన ఎన్ఆర్ఐ వల్లభనేని గిరి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆయనకు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఎవరైనా ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదవారికి సహాయం అందించడంలో పార్టీతో పాటు తానెప్పుడూ ముందు అందులో ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కవులూరు మల్లంపల్లి వెంకటేశ్వరరావు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో 'చదవటం మాకిష్టం'

### తాగూర్‌లో యోగాభ్యాసం

పుస్తక పఠనంలో విద్యార్థులు

**విజయవాడ :** చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్యనారాయణపురంలో ఆదివారం చదవటం మాకు ఇష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే నీతి కథలు చదివించి, చెప్పించారు. తదుపరి 'నీకు నచ్చిన నీతి కథలు' అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు సోమవారం వేసవి శిక్షణా శిబిరం ప్రారంభంలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. పుస్తక పఠనం గురించి గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లోని పుస్తక పఠనం వలన భవితకు మంచి బాట లభిస్తుందన్నారు. పుస్తకం భవితకు పునాది వంటిదని అన్నారు. ఈ నెల 29 నుండి జూన్ 7 వరకు నిర్వహించబోవు సమ్మర్ క్యాంప్ ప్రోగ్రామ్స్ నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

తాగూర్ గ్రంథాలయంలో ఆసన ప్రాణాయామ యోగ ప్రక్రియ, అభ్యాసం, అవగాహన రెండో వారం విజయవంతంగా జరిగినట్లు గ్రంథాలయాధికారి కె.రమాదేవి తెలిపారు. గ్రంథాలయాధికారి కె.రమాదేవి ఆధ్వర్యంలో, స్ఫూర్తి కుటుంబం, ఆంధ్రప్రదేశ్ ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ విశ్వస్ఫూర్తి గురువులు అనుగ్రహించిన యోగాలో భాగంగా కాదంబరి జ్యోతి, రిటైర్డ్ రైల్వే కళాశాల అధ్యాపకులు 'మనసే అన్నిటికీ మూలం' అనే అంశం పై వివరించారు. ఈ కార్యక్రమంలో, స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ ఆంధ్ర ప్రదేశ్ ట్రస్టీ చొప్పరపు నారాయణరావు, స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ వాలంటీర్లు, యోగ ఇన్‌స్ట్రక్టర్, ప్రభాకర్, డిమాన్‌స్ట్రేటర్‌గా, గుణశేఖర్ పాల్గొన్నారు.

## మహిళా ఓటర్లే అధికం

### మైలవరం నియోజకవర్గంలో 2,81,732 మంది ఓటర్లు

**ప్రజాశక్తి - మైలవరం :** మైలవరం నియోజకవర్గంలో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. తాజాగా అధికారులు తెలిపిన వివరాల ప్రకారం నియోజకవర్గంలో 2,81,732 మంది ఓటర్లు ఉన్నారు. రెడ్డిగూడెం మండలంలో పురుషులు 19,202, మహిళలు 19,326, మైలవరం మండలంలో పురుషులు 26481, మహిళలు 27,777, ట్రాన్స్ జెండర్లు 2, జి.కొండూరు మండలంలో పురుషులు 23,221, మహిళలు 24,516, ట్రాన్స్ జెండర్‌లు 1, కొండపల్లిలో పురుషులు 24,869, మహిళలు 27,106, ట్రాన్స్ జెండర్లు 5, ఇబ్రహీంపట్నం లో పురుషులు 16,003, మహిళలు 17,273, ట్రాన్స్ జెండర్లు 2, విజయవాడ రూరల్ మండలంలో పురుషులు 26,964, మహిళలు 28,974 ట్రాంజెండర్లు 10 మంది ఉన్నారు.

# హామీల నడుమ ఎన్నికల ప్రచారం

### చింతలపూడి ఎత్తిపోతల పథకాన్నిపూర్తి చేస్తాం
### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్రా కిరణ్

**ప్రజాశక్తి - మైలవరం :** చింతలపూడి ఎత్తిపోతలపథకాన్ని పూర్తి చేసి మైలవరం నియోజకవర్గాన్ని సస్య శ్యామలం చేస్తానని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ మైలవరం నియోజకవర్గ అభ్యర్థి బొర్రా కిరణ్ అన్నారు. ఆదివారం మైలవరం, పొందుగల, అనంతవరం, మరుసుమల్లి, ములకలపెంట, మర్సు మళ్లీతండా, పుల్లూరు తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, వైసిపి రెండు పార్టీలు ప్రజా సమస్యలను పట్టించుకోవటంలో విఫలమయ్యారని, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రాష్ట్రం విడిపోయినప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చుతామన్నారు. నిన్నటి వరకు వైసీపీలో ఉన్న వసంత టిడిపిలోకి వెళ్లి పోటీ చేస్తున్నారని, సామాన్యుడికి వైసిపి టికెట్ ఇచ్చిందని గొప్పలు చెప్పుకుంటున్నారని పెత్తనం అంతా పెత్తందారులే చేస్తున్నారని విమర్శించారు. టిడిపి, వైసిపిలలో ఎవరికి ఓటు వేసినా బిజెపికి ఓటు వేసినట్లేనని విమర్శించారు. అవ్వ తాతలను ఆప్యాయంగా పలకరిస్తూ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుందో వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి పివి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల నాగేశ్వరరావు, సిలం రామకృష్ణ, మసనంసుధాకర్, సిపిఎం మండల నాయకులు రావూరి రమేష్ బాబు, సిహెచ్ సుధాకర్, వజ్రాల వెంకటరెడ్డి, రావుల సుబ్బారావు, సిహెచ్ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి నెలా ఇంటి వద్దే పింఛన్లు అందిస్తాం
### శ్రీరామ్ రాజగోపాల్ సతీమణి శ్రీదేవి

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధాప్య వికలాంగ వితంతు పింఛన్లను ప్రతి నెల రూ.4వేలు చొప్పున లబ్ధిదారుల ఇంటి వద్దనే పింఛన్లు అందిస్తామని టిడిపి, బిజెపి, జనసేన నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సతీమణి శ్రీరాం శ్రీదేవి అమ్మాజీ హామీ ఇచ్చారు. శనివారం రాత్రి పట్టణంలోని 19వ వార్డు 34వ బూత్, 20వ వార్డులలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఆమె టిడిపి ఎన్నికల మేనిఫెస్టోను నియోజకవర్గ అభివృద్ధికి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్యని, విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)లకు అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు ఆమె విజ్ఞప్తి చేశారు.

### వైసిపితోనే ఉజ్వల భవిష్యత్తు

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** ఎలాగైనా అధికారం దక్కించుకోవాలన్న ఏకైక లక్ష్యంతో ప్రజాదరణలేని పెత్తందారులంతా మూఠాకట్టి బూటకపు హామీలతో ప్రజలను ఏమార్చడానికి వచ్చారని వారి బూటకపు మాటలు నమ్మొద్దని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని తొర్రగుంటపాలెంలో ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను, వారి తనయులు యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.
పేద, బడుగు బలహీన వర్గాలు, గిరిజనుల అభివద్ధి సంక్షేమం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలపరచాలని విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను అన్నారు. పట్టణంలోని 24 వ వార్డు మిట్టగూడెంలో ఆదివారం రాత్రి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను నియోజకవర్గంలో చేసిన అభివద్ధిని తెలియపరుస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

### జగ్గయ్యపేటకు కృష్ణా జలాలు తెచ్చిన తాతయ్యని గెలిపించండి

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** పట్టణానికి చిరకాల వాంఛ అయిన కృష్ణా జలాలను తీసుకువచ్చిన జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను మరోసారి గెలిపించాలని నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, పదో వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి కోరారు. శనివారం రాత్రి 10- 11 వార్డుల పరిధిలోని 50, 51 బూత్‌లలో ఇంటింటి ప్రచారాన్ని మాజీ కౌన్సిలర్ కొర్రకూటి సైదులు, వార్డు టిడిపి ఇన్చార్జి కొర్రకూటి వెంకటేశ్వరరావు (బొబ్బిలి)లతో కలిసి నిర్వహించారు. పురపాలక సంఘం కృష్ణా జిల్లాల పంపిణీలో విఫలమైందని, జగ్గయ్యపేట చరిత్రలో ఏనాడు ఇంత తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కోలేదని ఆమె చెప్పారు. ఈసారి తాతయ్యను గెలిపిస్తే పురాతన పైపు లైను ప్రక్షాళన చేసి కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయిస్తారని పట్టణానికి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తారని చెప్పారు.

## 6వ డివిజన్‌లో గద్దె ప్రచారం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** తూర్పు నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్ నిమ్మతోట సెంటర్, బాల భాస్కర్ నగర్ కోండ ప్రాంతాల్లో ఆదివారం ఉదయం గద్దె రామమోహన్ జనసేన నాయకుడు అమ్మిశెట్టి వాసు, బీజేపీ, టీడీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన మ్యానిఫెస్టోతోనే ఆయన మోసకారి అని అర్థం అయ్యిందన్నారు. మద్యనిషేదం చేస్తానని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి మద్యనిషేదం చేయకుండా కల్తీమద్యం విక్రయిస్తూ ఐదు లక్షల మంది మరణానికి కారణమాయ్యారని, మరో 35 లక్షల మంది నరాలబలహీనతతో బాధ పడుతున్నారని చెప్పారు. వ్యాపారస్తులకు వ్యాపారం బాగా జరగాలన్నా, కూలీలకు పనులు ఉండాలంటే రాజధానిగా అమరావతే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బొప్పన భవకుమార్, లాడి శంకుతల, పడాల గంగాధర్, జనసేన నాయకులు పల్లి దుర్గాప్రసాద్, గేదల సత్యనారాయణ పాల్గొన్నారు.

మైలవరంలో కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ ప్రచారం

### వైసిపి ప్రచారం

**ప్రజాశక్తి - విస్సన్నపేట :** స్థానిక విసన్నపేట పట్టణంలో తిరువూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామి దాస్, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని)ని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి వైసిపి మేనిఫెస్టో వివరిస్తూ వైసిపి నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కలకు కుటుంబరావు, పిల్లి రాజేష్, మాధవరెడ్డి రెడ్డి, శేషగిరి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాన్నను గెలిపించండి: ధీమంత్ సాయి

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** యువనేత వసంత ధీమంత్ సాయి ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో దూసుకు పోతున్నారు. వసంత సాయితో కలిసి మైలవరం నియోజక వర్గం టిడిపి బిసి సెల్ అధికార ప్రతినిధి వేముల వెంకటకృష్ణ పాల్గొన్నారు. అదివారం బి కాలనీ, రైల్వే గేటు ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ధీమంత్ సాయి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులను కలిసి సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని మరోసారి నాన్నను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. జనసేన, బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ మైలవరం నియోజకవర్గ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి వసంత వెంకట కష్ణ ప్రసాద్, విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాధ్ (చిన్ని)లను గెలిపించాలని సైకిల్ గుర్తుకు మీ ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## శనీశ్వర, కాశీ విశ్వేర ఆలయం పునర్నిర్మాణం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** నగరంలోని పుష్కరఘాట్ వద్ద పునర్నిర్మించిన శనీశ్వర, కాశీ విశ్వేశ్వర ఆలయ విగ్రహప్రతిష్ట కార్యక్రమాన్ని సాయి సిల్క్ కళామందిర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రపసాద్, చలవాడి వెంకట ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి సిల్క్స్ కళామందిరి మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ చలవాడి మాట్లా డుతూ సాయి సిల్క్స్ కళామందిర్ అల్ట్రా ప్రీమి యం, ప్రీమియం చీరలు, లెహంగాలు, పురుషులు, పిల్లల ఎత్నిక్ వస్త్రాలతో పాటు అనేక రకాలైన ఉత్పత్తులను అందిస్తుందని తెలిపారు.

## 'దీవెన' సాయం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** ఏడాదిన్నర చిన్నారి అంకిత్ మెట్ల మీద నుంచి పడిపోయి నడుము విరిగి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. అతని తల్లిదండ్రులు నరేష్, పావని ప్రైవేటు కంపెనీ నందు ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. బాబు హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం ఇప్పటికీ చాలా ఖర్చు చేసి ఉన్నారు. సహాయం కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించడం జరిగింది. ఈ నేపథ్యంలో దీవెన ఫౌండేషన్ విజయవాడ పోలీసుల వారి తరపున ఆదివారం 15,500 కుటుంబ సభ్యులకు సహాయం అందజేశారు. గ్రూప్ సభ్యులు కానిస్టేబుల్ భీమరాజు హాస్పిటల్‌కి వెళ్లి వారికి అందజేశారు.

### జూపూడిని కలిసిన వైసిపి నాయకులు

**ప్రజాశక్తి - నందిగామ :** అమరావతి సెక్రటేరియట్ సచివాలయంలో ఎస్‌సి సెల్ సెల్ రాష్ట్ర నాయకులు జూపూడి ప్రభాకర రావును ఆదివారం నందిగామ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు, కంచికచర్ల మండలం రైతు సంఘం నాయకులు వెలగలేటి బాబు, సీనియర్ ఎసి సెల్ నాయకులు పిల్లి జయరాజు కలిశారు. వైసిపి గెలుపునకు కృషి చేయాల్సిన అంశాలపై చర్చించారు.

### 6న పవన్ కళ్యాణ్ పర్యటన

**ప్రజాశక్తి - అవనిగడ్డ :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఈనెల 6వ తేదీన అవనిగడ్డలో పర్యటిస్తారని జనసేన బందరు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి తెలిపారు. ఆదివారం 500 మంది వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బాలశౌరి మాట్లాడుతూ అవనిగడ్డ పర్యటనకు పవన్ కళ్యాణ్ అంగీకారం తెలిపారన్నారు. చంద్రబాబు కూడా వచ్చే అవకాశాలున్నాయని తెలిపారు.

## వాలంటీర్ల రాజీనామా

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** కొండపల్లి మున్సిపాలిటీలో వాలంటీర్ల రాజీనామాల పర్వం కొనసాగుతోంది. కొండపల్లి మున్సిపాలిటీ శ్రామిక నగర్ (26వ వార్డు)కు చెందిన ఐదుగురు వాలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. రాజీనామా చేసిన వాలంటీర్లలో గుంజ బేబీ, బత్తుల నాగలక్ష్మి, శివ్వాల సాయి కుమారి, నంగళం సౌజన్య, అలేఖ్య ఉన్నారు.

# సృజనాత్మ విద్యే లక్ష్యం

### ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇన్చార్జి లక్ష్మీ మాంధాత

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో స్వచ్ఛమైన విద్యను అందిస్తున్నామని, కోర్సుల్లో చేరాలనుకునేవారు మధ్యవర్తులెవరికీ ఎటువంటి రుసుమూ చెల్లించాల్సిన అవసరం లేదని అర్హత ఆధారంగానే కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తామని ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇంఛార్జ్ లక్ష్మీ మాంధాత తెలిపారు. ఆదివారం లబ్బీపేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో లక్ష్మీ మాంధాత మాట్లాడుతూ, శ్రీ కంచి కామకోటి పీఠం సంప్రదాయ పాఠశాలలు నుంచి డొనేషన్లు తీసుకుంటున్నారనే దుష్ప్రచారాన్ని ఖండించారు. తాము ఎలాంటి డొనేషన్లు తీసుకోవడం లేదని, స్వచ్ఛమైన విద్యను అందుబాటులోకి తీసుకొచ్చామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్రల్లో పాఠశాలలు నడుస్తున్నాయని, తిరుపతి, హైదరాబాద్, విజయవాడ, మహబూబ్ నగర్, జంబుకేశరం (తిరువన్నికోయిల్), నాసిక్ పూణేలో సంప్రదాయ బాలికల పాఠశాలలు ఉన్నట్లు తెలిపారు. 2024లో కొత్త పాఠశాలలు ప్రారంభించడానికి సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే 6, 7 తరగతులకు అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. ప్రస్తుతం తిరుపతి సంప్రదాయ పాఠశాలలో 350 కంటే ఎక్కువ మంది విద్యార్థులతో పైన పేర్కొన్న అన్ని పాఠశాలల్లో మొత్తం విద్యార్థుల సంఖ్య 1000కి పైగా ఉందన్నారు. ప్రకాశం జిల్లా, పొదిలి మండలం, ఓబులక్కపల్లి గ్రామంలో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య, శిక్షణను అందించడంపై దృష్టి సారించామని, ఆడపిల్లల కోసం తిరుపతిలో సాంప్రదాయ పాఠశాల నిర్వహిస్తున్నట్లు లక్ష్మీ మాంధాత పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్రోచర్లను ఆవిష్కరించారు. విలేకరుల సమావేశంలో విజయవాడ శాఖ ఇంచార్జి విష్ణుభట్ల పద్మావతి, వాలంటీర్ శ్రీరామ్ పాల్గొన్నారు.

బ్రోచర్ విడుదల చేస్తున్న మాంధాత, తదితరులు

## పురవీధుల్లో పోలీసుల కవాతు

**ప్రజాశక్తి- నందిగామ :** రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు అభద్రతకు గురికాకుండా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవటానికి వారిలో భరోసా కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి మరియు విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ ఎన్టీఆర్ జిల్లా రూరల్ డిసిపి పర్యవేక్షణలో నందిగామ ఏసిపి డాక్టర్ రవి కిరణ్ మరియు సీఐ హనీష్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీస్ కవాతు నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు అభద్రతకు గురికాకుండా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవటానికి వారిలో భరోసా కల్పించడానికి పట్టణంలో పోలీస్ కవాతు నిర్వహించినట్లు సీఐ హనీష్ పేర్కొన్నారు. కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు ఆదివారం నందిగామ సాయంత్రం పట్టణ పురవీధుల్లో కవాతును నిర్వహించారు. కవాతు పట్టణంలోని ప్రధాన కూడళ్ల ద్వారా ఈ కవాతు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడైనా సమస్యాత్మక ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పోలీసు ఉన్నతాధికారులకు 112 కాల్ చేసి మాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ సీఐ హనీష్, మరియు ఎస్సై పండు దొర, ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ సుందర్, పట్టణ పోలీస్ బలగాలు పాల్గొన్నారు.

## మాలల అభివృద్ధిని పట్టించుకోవాలి

**ప్రజాశక్తి - అవనిగడ్డ :** మాలల అభివద్ధి గురించి మాట్లాడని పట్టించుకోని రాజకీయ పార్టీలకు భవిష్యత్తులో తగిన బుద్ధి చెబుతామని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గోవా గోవర్ధన్ హెచ్చరించారు. ఆదివారం తొమ్మిదో వార్డులోని మాల మహానాడు కార్యాలయం వద్ద మాలల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 30 వేలకు పైగా మాలల ఓట్లు ఉన్నాయని అయినప్పటికీ మాలలకు తగిన రాజకీయ ప్రాధాన్యత తగ్గడం లేదన్నారు తమను కేవలం ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటున్నారని ఇకపై తమను గుర్తించి ప్రాధాన్యత కల్పించిన వారికి మాత్రమే తమ మద్దతు లభిస్తుంది అన్నారు.

### బాల్యమిత్రుడికి పూర్వ విద్యార్థుల సాయం

**ప్రజాశక్తి - తిరువూరు :** మృతి చెందిన బాల్య మిత్రుడి కుటుబానికి దోస్త్ పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు ఆర్థిక సహాయం అందజేసి తమ స్నేహానికి అర్థం చెప్పారు. 1987-89 వరకు కలిసి తిరువూర్లో చదువుకున్న పూర్వ విద్యార్థులలో ఒకరైన పల్లెంపాటి నరేంద్ర ఇటీవల అనారోగ్యంతో మతి చెందా డు. దీనితో చిన్న నాటి స్నేహితులు దోస్త్ పూర్వ విద్యార్థుల సంఘం నుండి కొంత నగదును, రైస్, నిత్యావసర సరుకులను గోళ్లగూడెం లోని నరేంద్ర కుటుంబ సభ్యు లకు ఆదివారం ఇంటికి వెళ్లి అందజేశారు. దోస్త్ మిత్రులంతా నరేంద్ర కుటుంబానికి ఆసరాగా వుండాలని ఉద్దే శ్యంతో ఈ ఆర్థిక సహాయం చేసినట్లు చిత్తలూరి సోమ శేఖర్, పరసా నెహ్రూజీ, యలమంచిలి నాగమళ్ళే శ్వర రావు, తెలిపారు.

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాశక్తి - గన్నవరం :** ఉంగుటూరు మండలం వెల్దిపాడు జిల్లా పరిషత్ హై స్కూలు కు చెందిన 1982-83వ సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గన్నవరంలోని స్రవంతి హై స్కూల్ లో జరిగింది. వేంపాడు, వెల్దిపాడు, వెన్నుతల, హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాల నుంచి నాటి పూర్వ విద్యార్థులు వచ్చారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. జీవితంలో ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని, ప్రతి ఏడాది ఒకసారి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపు కొని సరదాగా గడపాలని తీర్మానిం చారు. పూర్వ విద్యార్థులంతా స్కూల్ అభివృద్ధికి సహకరించాలని నిర్ణయించుకున్నారు.

మాట్లాడుతున్న ఇండియా వేదిక నాయకులు

## ఇండియా వేదిక అభ్యర్థిని గెలిపించాలి

**ప్రజాశక్తి - బంటుమిల్లి :** ఇండియా వేదిక బలపరిచిన పెడన కాంగ్రెస్ అభ్యర్థి సొంటి నాగరాజు తనను గెలిపించాలని కోరారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. బంటుమిల్లి సిపిఎం కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్రంలో ఈ పది సంవత్సరాలపాటు కేంద్రంలో మోడీ చేస్తున్న రాష్ట్రానికి వ్యతిరేకమైన విధానాల్ని ఈ పది సంవత్సరాలు టిడిపిగానీ, వైసిపి గానీ వ్యతిరేకించలేదని పేర్కొన్నారు. ప్రజా రైతాంగ బిజెపి వ్యతిరేక విధానాలను గద్దె దించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బిజెపిని ఓడించటమే వేదిక లక్ష్యమని పేర్కొన్నారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసు అజయ్ గోష్, బొడ్డు నాగరాజు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రకటన విడుదల చేసినవారిలో ఉన్నారు.

### కూటమి అభ్యర్థి ప్రచారం

**ప్రజాశక్తి-పెదపారుపూడి :** అభివద్ధి కావాలంటే చంద్రబాబుని గెలిపించుకుందామని ఎన్డీఏ కూటమి పామర్రు అభ్యర్థి వర్ల కుమార్ రాజా అన్నారు. ఆదివారం రోడ్ షో జెమీదెటుకుర్రు, వానపాముల, కోర్నిపాడు, రావులపాడు, పాములపాడు, దోసపాడు, తమలంపాడు, నాగపురం, సోమవరప్పాడు, మోపర్రు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

### తిప్పపాలెంలో కూటమి నాయకులు ప్రచారం

**ప్రజాశక్తి - అవనిగడ్డ :** తిప్పపాలెం గ్రామంలో బందరు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుద్ధ ప్రసాద్‌ని గెలిపించాలని కూటమి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.

## పోలింగ్ కేంద్రాల తనిఖీ

**ప్రజాశక్తి - నందిగామ :** నందిగామ పట్టణంలో కెవిఆర్ కాలేజీలో ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, నందిగామ జిల్లాపరిషత్ స్కూల్ పోలింగ్ కేంద్రాలను, నందిగామ పోలిస్ స్టేషన్ ను ఆదివారం సాయంత్రం విజయవాడ పోలిస్ కమిషనర్ పి.హెచ్.డి రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నందిగామలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులు పని చేయాలని కోరారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీసు భద్రత పటిష్ఠంగా ఉండాలని ఆదేశించారు. నందిగామ ఎసిపి రవి కిరణ్, సిఐ హరీష్, ఎస్ఐ పండుకొని, దుర్గ రావు పాల్గొన్నారు.

## ప్రయాణీకుల సమస్య పరిష్కరించండి

**ప్రజాశక్తి - గుడివాడ :** కొంత కాలంగా రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు జరగడం వల్ల ప్రయాణీకులు, వాహనదారులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని దీనికి ప్రత్యామ్నాయ మార్గం ఉన్నప్పటికి స్థానిక శాసనసభ్యుడు, రెవెన్యూ, మున్సిపాలిటి, రైల్వే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ సమస్య వచ్చిందని జనసేన నాయకుడు పాలంకి సారధిబాబు ఆరోపించారు. ఆదివారం స్థానిక బాపూజీనగర్‌లోని అండర్ పాస్ వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బాపూజీనగర్, లక్ష్మీనగర్ కాలనీ వద్ద గతంలో రైల్వే అధికారులు రైల్వే ట్రాక్ కింద అండర్ పాస్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫ్లై ఓవర్ పనుల వల్ల ప్రయాణీకులు వాహనదారుల రైల్వేగేట్ వల్ల గంటల తరబడి నిలబడవలసి వస్తుందన్నారు. ఇప్పటికైనా సంబధిత అధికారులు చోరవ చూపి అండర్ పాస్‌ను వినియోగంలోకి వచ్చేల చర్యలు తీసుకోవాలని సారధి కోరారు.

ఎన్నికల ప్రచారంలో సిపిఐ పశ్చిమ అభ్యర్థి కోటేశ్వరరావు, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వల్లూరు భార్గవ్ తదితరులు

## రాహుల్ నేతృత్వంలో ఎపి అభివృద్ధి

**కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి భార్గవ్, సిపిఐ పశ్చిమ అభ్యర్థి కోటేశ్వరరావు**

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** విభజిత ఆంధ్రప్రదేశ్ అభివద్ధి చెందటం కేంద్రంలో రాహూల్ గాంధీ నాయకత్వం వస్తేనే సాధ్యమ వుతుందని విజయవాడ పార్ల మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వల్లూరు భార్గవ్ అన్నారు. ఇండియా వేదిక తరుపున విజయవాడ పశ్చిమ శాసన సభ స్థానానికి పోటీ చేస్తున్న సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావుతో కలిసి ఆదివారం వన్‌టౌన్ ప్రాంతంలో జరిగిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భార్గవ్ విలేకర్లతో మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఇండియ వేదిక అభ్యర్థులు విజయం సాధించి కేంద్రంలో రాహూల్ గాంధీ నాయత్వంలో ప్రభుత్వం ఏర్పడితే అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతాయని చెప్పారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రచారం సందర్భంగా రాజస్థాన్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాము అధికారంలోకి వస్తే మైనార్టీలకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని వాగ్దానం చేశారని పేర్కొన్నారు. మైనార్టీల రిజర్వేషన్‌లు అమలుపై పశ్చిమ నియోజకవర్గంలో బీజేపీ తరుపున పోటీ చేస్తున్న సుజనా చౌదరి మైనార్టీలకు రిజర్వేషన్లు రద్దుచేస్తారా? కొనసాగిస్తారా అనేది స్పష్టం చేయాలన్నారు. సీపీఎం నగర నాయకులు గాదె బాలిరెడ్డి మాట్లాడుతూ ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్. అన్సారీ, సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య పాల్గొన్నారు.

# ఆర్‌కె కళాశాలలో సైనోరా టుకె-24

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** ఆర్‌కె కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో నాలుగో సంవత్సరం బిటెక్ కంప్లీట్ చేసుకున్న విద్యార్థులకు ఫేర్వెల్ ఫంక్షన్‌ను సైనోరా టుకే 24 పేరుతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ సైనోరా టుకే 24లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో క్రీడా మహోత్సవంలో పాల్గొని విన్నర్స్, రన్నర్స్‌కి బహుమతులు అందజేశారు. కళాశాలలో విద్యార్థులు ఎవరైతే వారి వారి ఎకడమిక్ సంబంధించిన సర్టిఫికెట్స్‌లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉద్దేశించి వివిధ విభాగ అధిపతులు వారి అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. భవిష్యత్తులో వారు ఏ విధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలి, భవిష్యత్తులో జాబ్ ఆఫర్స్ ఎలా ఉన్నాయో వారికి వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య మాట్లాడుతూ కళాశాలలో ఇప్పటి ఫైనల్ ఇయర్ ఎవరైతే బయటకు వెళ్తున్నారో వారు 2020 కరోనా టైంలో ఆన్లైన్ క్లాసెస్ నిర్వహించడం కానీ, ఆన్‌లైన్‌లో సిలబస్‌ని కంప్లీట్ చేశారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ సాయిరాం మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఆఖరి ఘట్టం ఈ రోజుతో పూర్తవుతుందన్నారు. తర్వాత జీవితం అంతా బాధ్యతతో కూడి ఉంటుందని తెలుసుకొని తల్లిదండ్రులకు తోడుగా ఉంటూ మంచి భవిష్యత్తును ఏర్పరచుకోవాలని విద్యార్థులకు సూచించారు. కాలేజీని వదిలి వెళ్లే విద్యార్థులందరూ వారి యొక్క కళాశాలతో ఉన్న అనుబంధాన్ని పంచుకొని కళాశాల మేనేజ్మెంట్ చైర్మన్ ఎం.ఎం.కొండయ్యకు, సెక్రటరీ డాక్టర్ మహేంద్ర నాథ్‌కి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె రామకృష్ణయ్యకి వారి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి దశలో ముఖ్యమైన ఘట్టాలను అధిగమిస్తూ ఆఖరి ఘట్టానికి వచ్చామని ఈరోజు కాలేజీని వదిలేయడం చాలా బాధగా ఉందని అయినా విద్యార్థి జీవితాన్ని ప్రసాదించిన తల్లిదండ్రులకు తోటి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. మూడో సంవత్సరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

**ప్రజాశక్తి - వత్సవాయి :** గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గౌరవ నందిగామ ఎసిపి డాక్టర్ రవికిరణ్ హెచ్చరించారు. శనివారం మండలంలోని చిట్యాల గ్రామంలో ఎన్నికల సందర్భంగా ప్రజలు పాటించాల్సిన విధివిధానాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణం కలిగి ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి ఎస్ఐ అభిమన్యు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎసిపి రవికిరణ్

# హరివిల్లు ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

## వన్‌టౌన్ సిఐ దుర్గా శేఖర్‌రెడ్డి

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** గత నెలరోజులుగా హరివిల్లు ఫౌండేషన్ సభ్యులు ఎండ తీవ్రతను కూడా లెక్కచేయక నగరంలోని వివిధ ప్రాంతాలలోని ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమని వన్‌టౌన్ లా అండ్ ఆర్డర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ డి. దుర్గా శేఖర్ రెడ్డి ప్రశంసించారు. ఆదివారం కెనాల్ రోడ్డులోని రథం సెంటర్ వద్ద ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకూ వేసవి తాపంతో ఇబ్బంది పడుతున్న పాదచారులకు, వాహనచోదకులకు హరివిల్లు ఫౌండేషన్ వారు చల్లటి మజ్జిగను అందజేశారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ డి. దుర్గా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు హరివిల్లు ఫౌండేషన్ వారితో కలిసి తాను కూడా దాహార్తులకు మజ్జిగ పంపిణీ చేయడం తనకు ఆనందాన్ని కలిగించిందన్నారు. సమాజంలో ప్రతిఒక్కరూ ఇటువంటి సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులైన ఎం.శ్రీదేవి మాట్లాడుతూ మరో రెండు నెలల వరకూ ఇలా ప్రతివారం మజ్జిగ పంపిణీ చేస్తూనే ఉంటామన్నారు.

మజ్జిగను అందిస్తున్న వన్‌టౌన్ సిఐ దుర్గా శేఖర్ రెడ్డి, హరివిల్లు ఫౌండేషన్ సభ్యులు

ఇలాంటి సేవా కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు, ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి అయిన డా.శరత్ కుమార్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ రఫీ, సహాయ కార్యదర్శి యు. కనకారావు, వి. చంద్రశేఖర్ బాబు, పి.ఓంకార్, కొమెర రాజు, ఎం.బాలసూర్యనారాయణ, కిరణ్మయి, శోభారాణి, పి.సతీష్ కుమార్, నజీర్ మొహమ్మద్, పి.వీరబాబు, బొర్ర రవికుమార్, కె.శ్రీలక్ష్మి .దుర్గ తదితరులు పాల్గొని తమ సేవలను అందించారు.

# దర్శనానికి పోటెత్తిన యాత్రికులు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనానికి ఆదివారం సెలవు దినం కావటంతో యాత్రికులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆదివారం కారణంగా దర్శనార్థం విశేషంగా విచ్చేసిన యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో కెఎస్ రామారావు ఏర్పాట్లును పరిశీలిస్తున్నారు.

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం ఆలయ ఈవో కె.ఎస్. రామారావు పలు విభాగాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. కొండ పైనున్న ఆలయ మైకు ప్రచారం కేంద్రాన్ని పరిశీలించి, యాత్రికులకు సమాచారం ఎప్పటికప్పుడు చేరే లాగా చూడా లన్నారు. స్కానింగ్ పాయింట్ వద్ద ఉన్న కౌంటర్లను, ప్రసాదం కౌంటర్లు, స్టాక్, రికార్డులు పరిశీలించి సూచనలు చేశారు.

**దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్ :**

ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి. శ్రీనివాస్ శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆదివారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ ఈవో కె.ఎస్. రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు. అనంతరం వీరు నూతన రాతి యాగశాలను, శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయాన్ని సందర్శించారు.

# మజ్జిగ పంపిణీ

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం:** కొండపల్లి మున్సిపాలిటీలో జనసేన పార్టీ యువ నాయకులు రాగాల నాని ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొండపల్లి మున్సిపాలిటీ మెయిన్‌రోడ్‌లో పాదచారులు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాగాల నాని మాట్లాడుతూ వేసవికాలంలో ఎండతీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రాకూడదని, ఎండ తీవ్రతతో పాటు వడగాలులు కూడా వీస్తున్నాయని అన్నారు. ప్రజలు బైటకు వచ్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని మాత్రమే బయటకు రావా లని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ నాయ కులు బుద్దాల అశోక్ బాబి, కొత్త గేట్ సిరిపురం పాల్గొన్నారు.

ఆసిఫ్‌ను సత్కరిస్తున్న కొరగంజి జగన్ తదితరులు

# ఆత్మీయ సమావేశం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** రానున్న ఎన్నికల్లో పశ్చిమ వైసిపి అభ్యర్థి ఆసిఫ్‌ను గెలిపించుకుందామని నగరాల సామాజిక వర్గానికి నగరనాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, శ్రీ నగరాల ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్, ప్రధాన కార్యదర్శి కొరగంజి జగన్ పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తపేటలోని కొరగంజి ఫంక్షన్ హాల్‌లో జరిగిన నగరాల ఆత్మీయ సమావేశంలో వైసీపీ పశ్చిమ అభ్యర్థి ఆసిఫ్‌ని ఆహ్వానించి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ నగరాల సామాజిక వర్గానికి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి, ప్రస్తుత సీఎం జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఎంతో తోడ్పాటు అందించారని కొనియాడారు. వైసీపీ అభ్యర్థి ఆసిఫ్ మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రభుత్వంలో నగరాలు సామాజిక వర్గాన్ని రాష్ట్రవ్యాప్తంగా బీసీల్లో చేర్చడంతో పాటుగా విజయవాడ నగర మేయర్ పదవి, దుర్గ గుడి చైర్మన్ పదవి ఇంకా అనేక పదవులను నగరాలకు ఇవ్వడం జరిగిందన్నారు. నగర నాడు రాష్ట్ర అధ్యక్షుడు పోతిన వరప్రకాష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నగరాల పట్ల ఎంతో సానుకూల దక్పథంతో ఉందని కొనియాడారు. వైసీపీని గెలిపించేందుకు నగరాల కులస్తులంతా కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరాల సామాజిక వర్గ ప్రముఖులు కొరగంజి భాను, తదితరులు పాల్గొన్నారు.

# కేశినేని నానిపై బుద్దా ఘాటు విమర్శలు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** ఎంపీ కేశినేని నానికి వాళ్ళ అమ్మతో సహ కుటుంబ సభ్యులే మద్దతు ఇవ్వడం లేదని, తమ్ముడు నీకు పోటీగా నిలబడితే చెల్లె కూడా నీ ఛాయలకు రాలేదంటూ కేశినేని నానిపై మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఘాటు విమర్శలు చేశారు. ఆదివారం తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసుల విషయం దాచిన కేశినేని నానిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. చీటింగ్ కేసులు ఉన్న నాని పోటీకి అనర్హుడని విమర్శించారు. పశ్చిమ నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలు కష్టంతో కేశినేని నాని ఎంపి అయ్యాడని, చంద్రబాబు, సుజనా చౌదరి వెనుక తిరిగిన చరిత్ర మరచిపోవద్దని అన్నారు.

# చల్లపల్లి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రజాశక్తి - చల్లపల్లి :** కీర్తిశేషులు సజ్జా రామకోటయ్య సజ్జా రాజేష్ మెమోరియల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ చల్లపల్లిలో ప్రారంభమయ్యాయి. ఎస్ ఆర్‌వైఎస్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఉదయం చల్లపల్లి ఎస్ఐ సి హెచ్.చినబాబు టోర్నమెంట్స్‌ను ప్రారంభించారు. క్రీడాకారులు పట్టుదలతో స్నేహపూర్వకంగా క్రీడల్లో పాల్గొని విజయం సాధించాలన్నారు. ముందుగా క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. మొదటి జరిగిన మ్యాచ్‌లో వేకనూరు జట్టుపై కోడూరు టీమ్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో లక్ష్మీపురం, మొవ్వ జట్లపై జరిగిన మ్యాచ్‌లో లక్ష్మీపురం జట్టుపై 20 రన్స్ తేడాతో మొవ్వ గెలుపొందింది. మందపాకల గల్లా శివ మచిలీపట్టణం ఒలీవా జట్ల మధ్య మ్యాచ్‌లో గల్లా శివ టీమ్ 66 పరుగుల తేడాతో విజయం సాధించాయి. ఈ మ్యాచ్‌లో చూడడానికి చుట్టుపక్కల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.

# నేటి నుండి వేసవి శిక్షణా శిబిరం

**ప్రజాశక్తి - మైలవరం :** మైలవరంలోని గ్రేడ్ 2 గ్రంథాలయంలో ఈ నెల ఏప్రిల్ 29 నుండి జూన్ 07 వరకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుం దన్నారు. కథలు చెప్పించడం, పుస్తకాలు చదివించడం, డ్రాయింగ్ వేయించడం, స్పోకెన్ ఇంగ్లీష్, తదితర అంశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

టయోటాటా ఆధ్వర్యంలో

# టి గ్లోస్ కార్ కేర్ బ్రాండ్స్

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో టి గ్లోస్ కార్ కేర్ బ్రాండ్స్‌ను ప్రారంభించినట్లు సంస్థ రీజనల్ ప్రతినిధి కుమార్ కె.తెలిపారు. నగరంలోని టయోటా డీలర్ షోరూమ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరూ కార్ల సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఇందులో భాగంగానే వివిధ మెటీరియల్స్‌ను అందించేందుకు టి గ్లోస్ పేరుతో కార్ ఉత్పత్తులను తీసుకువచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా టయోటా వాహనాల కోసం వారు వాడే వివిధ రకాలైన వస్తువులు అన్నీ ఇక్కడ లభ్యమవుతాయని తెలిపారు. అధిక నాణ్యత, విశ్వసనీయమైన బ్రాండ్స్‌ను అందించేందుకు వీటిని ప్రారంభించామని మే 1వ తేదీ నుండి అన్ని టయోటా కార్ల షోరూమ్‌లలో టి గ్లోస్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

# మతతత్వ బిజెపిని ఓడించండి

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** పశ్చిమ నియోజకవర్గంలో మతతత్వ బిజెపిని ఓడించాలని ప్రజలకు వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ పిలుపు నిచ్చారు. ఆదివారం పశ్చిమలోని 22 డివిజన్లలోని తనను అనుసరించే నాయకులు క్యాడర్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన మహేష్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజల ఆశీర్వాదంతో మరోకమారు ముఖ్యమంత్రి అవుతారని, పశ్చిమ వైసిపి అభ్యర్థి ఆసిఫ్, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని నానిల గెలుపు కోసం బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పశ్చిమాన ఫ్యాను దెబ్బకి కమలం వాడిపోతుందని అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో అడ్రస్ లేని సుజనా చౌదరికి పశ్చిమ ప్రజల చేతిలో చావు దెబ్బ తప్పదని అన్నారు.

# మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలి

**ప్రజాశక్తి -తిరువూరు :** సరైన ఆధారాలు లేకుండా దేనిని గుడ్డిగా నమ్మవద్దని, అదే విధంగా మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు కె.పాపారావు విద్యార్థులకు సూచించారు. తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జెవివి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి ఉచిత శిక్షణ శిబిరంలో ఆదివారం ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించి మూఢ నమ్మకాల వల్ల జరిగే అనర్ధాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జెవివి మండల బాధ్యులు ఎం.సుధాకర్, డి. సుదర్శన్, ఎస్ డి. సుభాని పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు వీలత్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గాని లేదా క్రింది నెంబర్‌కు గాని సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.